ప్రజాశక్తి

ఆదివారం 19 మే 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

కోడ్ ముగియగానే అభివృద్ధి పనులు

జడ్‌పిలో చైర్‌పర్సన్ ఉప్పాల హారిక

సమావేశంలో మాట్లాడుతున్న జడ్‌పి చైర్‌పర్సన్ ఉప్పాల హారిక

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే జిల్లాలో వివిధ దశల్లో ఉన్న అభివద్ధి పనులు తిరిగి ప్రారంభించాలని, ముఖ్యంగా ఉమ్మడి కష్ణా జిల్లాలోని వ్యవసాయ సంబంధిత పనులైన కాల్వల నిర్వహణ పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేసేందుకు కషి చేయాలని జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఉప్పాల హారిక అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశపు మందిరంలో ఉప్పాల హారిక అధ్యక్షతన జడ్‌పి సర్వసభ్య సమావేశం జరిగింది. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో స్థాయి సంఘ సమావేశాలు నిర్వహించకుండా జిల్లాలోని ముఖ్యమైన సమస్యలను ప్రస్తావించాలని సభ్యులకు సూచించారు. ఈ క్రమంలో విద్య, వైద్యం, తాగునీరు, వ్యవసాయ సంబంధిత అంశాలపై సభ్యులు సమస్యలను లేవనెత్తగా సంబంధిత అధికారులు వివరణ ఇచ్చారు. ఇటీవల వెలువడిన పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉమ్మడి కష్ణా జిల్లావ్యాప్తంగా మెరుగైన ఫలితాలు సాధించినందుకు ఆమె అధికారులను అభినందించారు. మున్ముందు ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం ద్వారా విద్యార్థులకు స్ఫూర్తి మెటీరియల్ పంపిణీ, స్టడీ అవర్స్, సాయంత్రం పూట స్నాక్స్ సక్రమంగా అందించటం వల్ల ఉత్తమ ఫలితాలు పొందగలిగామని ఆమె అన్నారు. జిల్లాలో పాఠశాలలు పున ప్రారంభం అయ్యేనాటికి పాఠ్యపుస్తకాలతోపాటు ఇతర కిట్లను

(మిగతా 2లో)

సగం మంది గైర్హాజరు

- నామ్‌కేవాస్తేగా సమావేశం
- సమస్యలు ఏకరువు పెట్టిన జడ్‌పిటిసి సభ్యులు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ఫలితాలకు కొద్ది రోజుల ముందు శనివారం జరిగిన ఉమ్మడి కృష్ణాజిల్లా పరిషత్ అత్యవసర సర్వసభ్య సమావేశం నామ్‌కేవాస్తేగా జరిగింది. మొత్తం జడ్‌పిటిసి సభ్యుల్లో సగం మంది మాత్రమే అత్యవసర సమావేశానికి హాజరయ్యారు. అధిక సంఖ్యలో సభ్యులు గైర్హాజరయ్యారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలోని 50 మంది జడ్‌పిటిసి సభ్యుల్లో కేవలం 24 మంది మాత్రమే హాజరయ్యారు. నిబంధనల ప్రకారం మూడు నెలల వ్యవధిలో జడ్‌పి సర్వసభ్య సమావేశం

(మిగతా 2లో)

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు ఏర్పాట్లు

కృష్ణాజిల్లా కలెక్టర్ బాలాజీ ఆదేశం

గూగుల్ మీట్లో మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : ఈనెల 24వ తేదీ నుండి జరిగే ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ వారి క్యాంపు కార్యాలయం నుండి గూగుల్ మీట్ ద్వారా ఇంటర్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 24 నుండి జూన్ 1వ తేదీ వరకు ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. జిల్లాలో 27 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని, మొదటి సంవత్సరం 8,968 మంది విద్యార్థులు, రెండో సంవత్సరం 1,373 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జూనియర్ ఇంటర్ పరీక్షలు, మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 5.30 గంటల వరకు సీనియర్ ఇంటర్ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద గట్టిపోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రశ్నాపత్రాలను పోలీస్‌స్టేషన్లో భద్రపరచి పరీక్షా కేంద్రాలకు జాగ్రత్తగా తరలించాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా ఇన్విజిలేటర్లు విధులను నిర్వహించేలా చూడాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. అలాగే ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు కూడా

(మిగతా 2లో)

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు, ఐలు జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు సుంకర రాజేంద్ర ప్రసాద్ (కింద)

న్యాయవ్యవస్థ పరిరక్షణకు నడుం కట్టాలి

- 'ప్రబీర్ పుర్కాయస్థ' సభలో వక్తలు
- 'అలుపెరుగని పోరాటం' ఆవిష్కరణ

వార్త మెయిన్లో

విమానాశ్రయంలో సిఎం జనగ్‌కు వీడ్కోలు

- అనుమానాస్పద వ్యక్తి సంచారంతో కలకలం
- అదుపులోకి తీసుకున్న పోలీసులు

వార్త మెయిన్లో

తడిపొడి చెత్త వాహన డ్రైవర్ల ధర్నా

ప్రజాశక్తి - అజిత్ సింగ్ నగర్ : తడి పొడి చెత్తను తరలించే డ్రైవర్ల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం విజయవాడ అజిత్‌సింగ్‌నగర్‌లోని వాంబేకాలనీ డంపింగ్ యార్డు వద్ద ధర్నా నిర్వహించారు. మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నగర కమిటీ ఆధ్వర్యంలో క్యాబ్ వాహన డ్రైవర్లు జీతాలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ టి.ప్రవీణ్ మాట్లాడుతూ తడిపొడి చెత్తను తరలించే డ్రైవర్ల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. గతంలో ప్రభుత్వాధికారులు డ్రైవర్లకు జీతాలు పెంచుతామని మాట ఇచ్చారని, కానీ ఇప్పటివరకు పెంచలేదని, జీతాలు కూడా సరిగా ఇవ్వటం లేదని అన్నారు. దీంతో కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా మారిందన్నారు. కరెంటు బిల్లు, ఇంటి అద్దెలు కట్టలేకపోతున్నారని అన్నారు. జీతాలు రాకపోతే డ్రైవర్లు ఎలా బతుకుతారని ప్రశ్నించారు. ప్రతి నెలా మొదటి వారంలో జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వాహనాలు తరచూ రిపేర్లకు గురవుతున్నాయని, వాటి ఖర్చును డ్రైవర్లు భరించాలని చెప్పటం దారుణమని అన్నారు. ఇంటి అద్దె కట్టడానికే డబ్బులు లేకపోతే వాహన రిపేర్లు ఎలా చేయిస్తారని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం డ్రైవర్లకు ప్రభుత్వం రూ.18,500 వేతనం ఇవ్వాలని, ఇఎస్ఐ, పిఎఫ్ తదితర పథకాలు వెంటనే వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డ్రైవర్ల సమస్యలను పరిష్కరించకపోతే నగరం మొత్తం సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులు డి.స్టీఫెన్ బాబు, డ్రైవర్లు కిరణ్, శివ, రవి, నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

వాంబేకాలనీ చెత్త డంపింగ్ వద్ద ధర్నా చేస్తున్న డ్రైవర్లు

ఆహ్వానము



మానికొండ సుబ్బారావు గ్రంథాలయం

తుర్లపాటి రామయ్య సాంస్కృతిక కళావేదిక

ప్రారంభోత్సవ సభ

మే 19 (ఆదివారం) సాయంత్రం 6 గం॥లకు
బ్రమరాంబపురం, కృష్ణలంక, 22వ డివిజన్

సభాధ్యక్షులు

బత్తుల చిన్నారావు మానికొండ సుబ్బారావు గ్రంథాలయ కమిటీ కన్వినర్

ముఖ్య అతిధులు

వి. శ్రీనివాసరావు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి
చిగురుపాటి బాబూరావు మాజీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్(వి.యం.సి)
దోనేపూడి కాశీనాథ్ మాజీ కార్పోరేటర్ (వి.యం.సి)
పుప్పాల కృష్ణ డి.వై.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షులు

కావున మీరు కుటుంబ సభ్యులతో కలిసి తప్పక విచ్చేసి కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాము.

ఆహ్వానించువారు:

మానికొండ సుబ్బారావు గ్రంథాలయ కమిటీ

తాతా సాంబయ్య | కాయల లక్ష్మణ | వాజా శ్రీనివాసరావు
తూబాటి తాండవ కృష్ణ | కాయల కుమారి

మొదటిపేజీ తరువాయి

కోడ్ ముగియగానే అభివృద్ధి పనులు

సక్రమంగా విద్యార్థులకు పంపిణీ చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా మండలాల్లోని జడ్పిటిసి సభ్యులు సైతం వారి పరిధిలోని పాఠశాలల్లో వాటి పంపిణీని విధిగా పరిశీలించాలని సూచించారు. గన్నవరంలో బాలికలకు కో ఎడ్యుకేషన్‌తో కూడిన పాఠశాల కాకుండా ప్రత్యేకంగా బాలికలకు పాఠశాల ఏర్పాటు చేయడం ద్వారా ఎక్కువమంది చేరేందుకు ఆస్కారం ఉందని, ఈ దిశగా ప్రతిపాదనను పరిశీలించాలని గన్నవరం జడ్పిటిసి సభ్యులు కోరగా, అందుకు తగిన చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వం ఇటీవల కాలువల ద్వారా విడుదల చేసిన తాగునీటిని కత్తివెన్ను మండల పరిధిలోని తీర ప్రాంతాలకు చేరనివ్వకుండా మధ్యలోనే వాటిని చేపల చెరువులకు తరలించారని, దీనిపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని కత్తివెన్ను మండల జడ్పిటిసి సభ్యులు మైలా రత్నకుమారి పేర్కొన్నారు. దీనిపై స్పందించిన జడ్పీ చైర్‌పర్సన్ ఈ అంశంపై విచారణ జరిపి సంబంధిత అధికారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కోడూరు, నిమ్మకూరు పీహెచ్‌సీలలో డాక్టర్లు సరిగా వైద్య సేవలు అందించడం లేదని, వారి స్థానంలో మార్పి కొత్తవారిని నియమించాలని సభ్యులు కోరగా అందుకు తగిన చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు తెలిపారు. గన్నవరం - మానికొండ రహదారి, అదేవిధంగా కోడూరులో దెబ్బతిన్న పలు రహదారులను అభివృద్ధి పరచాలని కోరారు. సాగునీటి కాలువల్లో మొలిచిన పిచ్చి మొక్కలు, గుర్రపుడెక్క, తూడుపై రసాయనాలు పిచికారీ చేయించాలని, నాడు నేడు కార్యక్రమం కింద పాఠశాలల్లోని పెండింగ్ పనులను పాఠశాల పున: ప్రారంభం నాటికి పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తోట్లవల్లూరు జడ్పిటిసి సభ్యులు కోరారు. సభ్యులు లేవనెత్తిన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి సకాలంలో పనులను పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆమె సంబంధిత అధికారులకు సూచించారు. జూన్‌లో మరోసారి పూర్తిస్థాయిలో సమావేశం నిర్వహించి సమస్యలను పరిష్కరించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పి డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్, పలువురు జడ్పిటిసి సభ్యులు, కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

సగం మంది గైర్హాజరు

నిర్వహించాలి. కాలపరిమితి దగ్గరపడటంతో శనివారం కృష్ణాజిల్లా కేంద్రం మచిలీపట్నంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ అత్యవసర సమావేశం జడ్పి చైర్‌పర్సన్ ఉప్పాల హారిక అధ్యక్షతన నిర్వహించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో జడ్పి సమావేశంలో విధాన పరమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం లేదు. అయితే కీలక సమస్యలపై చర్చించారు.

సమస్యలు ఏకరువు !

కాల్వలు, డ్రెన్లు తూడు, గుర్రపు డెక్కతో నిండిపోయాయని, వెంటనే వీటి నియంత్రణకు రసాయనాలు పిచికారీ చేయించాలని తోట్లవల్లూరు జడ్పిటిసి సభ్యులు జొన్నల రామ్మోహనరెడ్డి కోరారు. కోడ్ ముగిసిన వెంటనే కాల్వల నిర్వహణ పనులపై దృష్టి సారించాలని జడ్పి చైర్‌పర్సన్ హారిక అధికారులకు సూచించారు. తాగునీటి చెరువులు నింపడానికి కాల్వల ద్వారా వదిలిన నీటిని కృత్తివెన్ను మండలంలోని శివారు ప్రాంతాలకు అందకుండా ఆక్వా చెరువులకు మళ్లించారని ఆ మండల జడ్పిటిసి సభ్యులు మైలా రత్నకుమారి సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని చైర్‌పర్సన్ సూచించారు.

ఎన్నికల ఫలితాలపై ఆసక్తి !

జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో అత్యధిక స్థానాలను వైసిపి గెలుచుకుంది. వైసిపికి చెందిన జడ్పిటిసిలే సమావేశానికి ఎక్కువ మంది హాజరయ్యారు. ఈక్రమంలోనే ఎన్నికల ఫలితాలు తమకు అనుకూలంగా వస్తాయని చర్చించుకున్నారు. ఐప్యాక్ టీంతో ముఖ్యమంత్రి జగన్ కలిసిన సందర్భంగా చేసిన వ్యాఖ్యలను గుర్తు చేసుకున్నారు. జగన్ మరోసారి ముఖ్యమంత్రి అవుతారని, మరింత మంచి పాలన అందిస్తారని చర్చించుకున్నారు.

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు ఏర్పాట్లు

పరీక్షలు జరిగే సమయంలో నిరంతరం పర్యవేక్షించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మంచినీరు తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వెబ్ క్యాస్టింగ్ ద్వారా పరీక్షల నిర్వహణ తీరుతెన్నులను పరిశీలించాలన్నారు. పరీక్షా కేంద్రాలకు చేరుకునేందుకు వీలుగా విద్యార్థులకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈ గూగుల్ మీట్లో డిఆర్‌ఓ కె.చంద్రశేఖర రావు, ఆర్‌ఐఒ రవికుమార్, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, డిఐఒ తాహెరా సుల్తానా, జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు ప్రసాద్ శాస్త్రి, రవి కిరణ్, వెంకటరమణ పాల్గొన్నారు.

పారిశుధ్యం నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

విఎంసి కమిషనర్ దినకర్ పుండ్కర్ ఆదేశం

ప్రజాశక్తి - విజయవాడ

నగరం అందంగా, ఆరోగ్యంగా ఉండాలంటే చెత్తను ఎప్పటికప్పుడు తీసేయాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రజా ఆరోగ్య అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. శనివారం ఆయన కేఎల్ రావు ఔట్‌ఫాల్ డ్రైన్‌ను పరిశీలించారు. సివిఆర్ ఫ్లైఓవర్, అవుట్‌ఫాల్ డ్రైన్‌లో పేరుకుపోయిన చెత్తను పరిశీలించి ఎప్పటికప్పుడు దానిని తీసి,పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. అనంతరం 46వ డివిజన్ ఆంజనేయవాగు ప్రాంతంలో పర్యటించి అక్కడ జరుగుతున్న పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. బందర్ రోడ్‌లో మెప్మా ద్వారా జరుగుతున్న పారిశుధ్యాన్ని పరిశీలించారు. యాంటీ లార్వే యాక్టివిటీస్‌ని మొదలు పెట్టాలని మలేరియా సిబ్బందిని ఆదేశించారు. ఎమెల్ ఆయిల్స్ స్ప్రే చేయటం, ఆయిల్ బాల్స్, యాంటీ లార్వేస్స్, హ్యాండ్ మిషన్ ద్వారా ఫాగింగ్ లాంటి ఆక్టివిటీస్తో నీటి నిల్వలు ఉన్న ప్రదేశాలలో తీవ్రమైన స్థాయిలో పరిశుభ్రపరచాలన్నారు. ఈ పర్యటనలో ఇంకా ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ శుభం నొకహ్వాల్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ -1 డాక్టర్ సురేష్ పాల్గొన్నారు.

సంగీతం తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ

గవర్నర్‌పేటలోని ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో సరస్వతీ సామ్రాజ్యం ఆధ్వర్యంలో ఎం.దివ్య మాధురి సంగీతం తరగతులు ప్రారంభించారు. సరళి స్వరాలు అనే అధ్యాయంతో తరగతులు ప్రారంభమయ్యాయి. ఈకార్యక్రమంలో భాగంగా స్వరాలను విద్యార్థులతో పలికించి, సాధన చేయించారు. తరగతిలో సాధన కాకుండా ఇంటి దగ్గర కూడా సాధన చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, గ్రంథాలయ అధికారిణి కె.రమాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపిన 43 మందికి జరిమానా

ప్రజాశక్తి - విజయవాడ : మద్యం తాగి వాహనాలు నడిపిన 43 మందికి జరిమానా విధిస్తూ న్యాయమూర్తి శనివారం తీర్పు చెప్పారు. నగరంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమిషనర్ పి.హెచ్.డి.రామకృష్ణ ఆదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో శనివారం 2వ, 4వ, 5వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 43 కేసుల్లో మద్యం తాగి వాహనాలు నడిపిన వారిని ఆరో మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో ప్రవేశపెట్టారు. న్యాయమూర్తి జి.లెనిన్ బాబు ఐదుగురు నిందితులకు ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున, మిగిలిన 38 మందికి ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున జరిమానా విధించారు.

సీనియర్ ఓపెన్, ఉమెన్స్ చదరంగం విజేతలు వీరే

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

ది విజయవాడ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం విజయవాడ బెంజ్ సర్కిల్‌లోని నలంద విద్యానికేతన్‌లో జరిగిన సీనియర్ ఓపెన్, ఉమెన్స్ చదరంగం పోటీల్లో జిల్లా మారుమూల ప్రాంతాల నుంచి సుమారుగా 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈపోటీలకు ముఖ్యఅతిథిగా గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వి జి వెంకటరెడ్డి వారు విచ్చేశారు. చదరంగం గ్రాండ్ మాస్టర్లు కోనేరు హంపి, పెంటేల హరికృష్ణ, ముసునూరి లలిత్ బాబు, నూతక్కి ప్రియాంక దేశంలోనే కాకుండా ప్రపంచ స్థాయిలో అనేక చదరంగం పోటీల్లో విజేతలుగా రాణిస్తున్నారని, వీరిని స్ఫూర్తిగా తీసుకొని, ప్రతి విద్యార్థీ చదరంగం పట్ల ఆసక్తి పెంచుకొని జీవితంలో కూడా ఒక ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు. చదరంగం క్రీడకు సహాయ సహకారాలు అందిస్తున్న నలంద స్కూల్ యాజమాన్యం వారికి, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో నలంద స్కూల్ ప్రిన్సిపాల్ మాదాల పద్మజా, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎండి అక్బర్ పాషా మందుల రాజీవ్ పాల్గొన్నారు. ఓపెన్ విజేతలు : శివ పవన్ తేజ శర్మ యు ప్రథమ, భావణ్య పంచమర్తి ద్వితీయ, తేజ వర్షిత్ రేవు తతీయ, జలవాడి నందిక నాలుగో స్థానంలో నిలిచారు. అలాగే ఉమెన్స్ విభాగంలో నిశ్చల వై ప్రథమ, అక్షరా యం ద్వితీయ, షేక్ నబిహా తతీయ, సింధూర కె ఎం ఎస్ ఎల్ నాలుగో స్థానంలో నిలిచారు. ఈ విభాగాలలో మొదటి నాలుగు స్థానాల్లో నిలిచిన క్రీడాకారులు ఈనెల 27, 28 తేదీల్లో గురునానక్ కాలనీలోని గేట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ అండ్ సైన్సెస్ కాలేజీ ఆవరణలో జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ ఓపెన్ చదరంగం పోటీలకు జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారని జిల్లా కార్యదర్శి మందుల రాజీవ్ తెలిపారు.

స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద వర్షం నీరు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం

అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలకు నిర్వహించిన పోలింగ్ అనంతరం ఎన్టీఆర్ జిల్లాకు సంబంధించిన ఇవిఎంలు ఉంచిన ఇబ్రహీంపట్నం నోవా, నిమ్రా కళాశాలల్లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద శనివారం వర్షం నీరు చేరింది. శనివారం తెల్లవారుజాము నుంచి కురిసిన వర్షానికి పైకప్పు నుంచి చమ్మ లాగటం వల్ల స్ట్రాంగ్ రూమ్‌లో నీరు వచ్చిన విషయాన్ని అధికారులు గుర్తించినట్లు తెలిసింది. వెంటనే అధికారులు రూమ్‌ల వద్ద పరిశీలన చేసి అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు సమాచారం. స్ట్రాంగ్ రూమ్‌లను జేసి నంవతకుమార్, పోలీసు కమిషనర్ రామ కృష్ణ పరిశీలించారు.

పాస్‌పోర్టు పోయినది

ఘంటసాల మండలం ఘంటసాల గ్రామానికి చెందిన బయినపూడి విజయకుమార్, బయినపూడి రాజ్యలక్ష్మి ల పాస్‌పోర్ట్‌లు 12/05/2024 తారీకున కొలంబో నుంచి శ్రీకాకుళం వెళ్లే మార్గంలో పోయినాయి. ఎవరికైనా దొరికిన యెడల ఫోన్: 9985187076 కి సమాచారం అందించవలసిందిగా కోరుచున్నారు. సమాచారం ఇచ్చిన వారికి తగిన పారితోషకం ఇవ్వబడును.

డాక్యుమెంట్ యొక్క నెం.లు :
బయినపూడి విజయకుమార్ : L6505618
బయినపూడి రాజ్యలక్ష్మి : L6506456

B.Pharmacy సర్టిఫికెట్ పోయినది

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ వాస్తవ్యులు కోండ్రు జైపాల్ తండ్రి రాజు గారి సంబంధించిన B.Pharmacy సర్టిఫికెట్ పోయినది. B.Pharmacy హాల్ టికెట్ నెం. Y20BPHO563. Academic year:2020-2021.Batch :2020-2024. ఏప్రిల్ 4వ తేదీన ఇంటి నుండి జిరాక్స్ నిమిత్తము గాంధీ సెంటర్ కు బైక్ పై వెళ్లు చుండగా మార్గ మధ్య లో B.Pharmacy సర్టిఫికెట్ జారి పోయినది. సదరు సర్టిఫికెట్ దొరికిన వారు సెల్ నెం. 88978 33261కు ఫోన్ చేసి అందచేయగలరు. తగిన పారితోషికం ఇవ్వబడును.

IN THE HON'BLE COURT OF THE VI ADDL. DISTRICT JUDGE cum M.A.C.T. AT: VISAKHAPATNAM M.O.P.754/2018

Between:
Kalla Raju @ Rajubabu & Another ...Petitioners
And:
Ari Rama Rao & 2 others ...Respondents

NOTICE

To,
R-2:Makkapati Uma Maheswara Rao
S/o. Venkateswara Rao,
Hindu, age not known but major,
R/at Krishnalanka,
Vijayawada Urban,
Vijayawada, Krishna District.

Please take notice that the above-named petitioners herein has filed the above M.O.P. against you and other respondents claiming compensation and the matter stands posted to **29-05-2024** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **29-05-2024** at **10:30 A.M.** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.
(By Order of the Hon'ble Court)

B. RAMA GOPALA RAJU,
CH. GEETHA,
Advocates, Narsipatnam,
Anakapalli District.

పబ్లిక్ నోటీసు

మా క్లయింటులు యన్.టి.ఆర్. జిల్లా, నందిగామ మండలం, నందిగామ పట్టణ కాపురస్తులు దగ్గుపాటి సాల్మన్ గారి కుమారుడు దగ్గుపాటి కమలాకరరావు మరియు దగ్గుపాటి కమలాకరరావు కుమారుడు దగ్గుపాటి రూఫ్ చంద్ వలన సంజాయిషీ పొంది ఇచ్చిన నోటీసు. మా క్లయింటు తండ్రి గారు మరియు తాతగారు స్వార్జితపు బాపతు అనగా మా క్లయింటు తండ్రిగారు మరియు తాతగారైన దగ్గుపాటి సాల్మన్ గారు ది.02.05.1969వ సంవత్సరములో 816/1969 డాక్యుమెంట్ దాఖలా జగ్గయ్యపేట సబ్ రిజిస్ట్రారువారి యిలాకా పెనుగంచిప్రోలు మండలం దాఖలా అనిగండ్లపాడు గ్రామము తాలూకు డి.నెం.462/4 య.3- 22సెంట్లు మరియు డి.నెం.479 య.3-33సెంట్లు మింజుమలె య.2-00సెంట్లు వెరశి మొత్తం య.5-22సెంట్లు క్రయం పొంది సర్వ సంపూర్ణహక్కులతో అనుభవించి సదరు సాల్మన్ గారు జీవించియున్నకాలములో ఇరువురికి డి.15.05.2017న వ్రాయబడిన వీలునామా ద్వారా సంక్రమించినది. మా క్లయింటులు తండ్రి మరియు తాతగారు ది.08.12.2017న మరణించియున్నారు. దరిమిలా మా ఇరువురి క్లయింటులు అనుభవములోనికి వచ్చి రెవెన్యూవారి ద్వారా పట్టాదారు పాసుపుస్తకములు పొందియున్నారనియూ, సదరు షెడ్యూలు దాఖలా భూమియొక్క ఒరిజినల్ దస్తావేజు అయిన డాక్యుమెంట్ నెం.816/1969 మరియు ది. 15.05.2017న వ్రాయబడిన ఒరిజినల్ వీలునామా మా ఇరువురి క్లయింటులు ది. 10-04-2024న వారి ఇంటి నుండి రైతుపేట సెంటర్‌కు జిరాక్స్ తీయుటకు వచ్చు సమయములో మార్గమధ్యములో ఎక్కడో పడిపోయినవనియూ, నందిగామ పోలీసు స్టేషన్ నందు ది.15.05.2024న ఫిర్యాదు చేసినారనియూ సదరు దస్తావేజు షెడ్యూలు దాఖలా ఆస్తిపై మా ఇరువురి క్లయింటులు ఎటువంటి అన్యాక్రాంతములు చేసి యుండలేదనియూ, ఏదైనా బ్యాంకు నందు హామీ వుంచి ఋణములు పొందుటకు నిర్ణయించుకొనియున్నారని ఈ నోటీసు ద్వారా తెలియపరుచుచున్నాను.

1వ షెడ్యూలు : యన్.టి.ఆర్. జిల్లా, జగ్గయ్యపేట సబ్ రిజిస్ట్రారువారి యిలాకా పెనుగంచిప్రోలు మండలం, అనిగండ్లపాడు గ్రామము తాలూకు దగ్గుపాటి సాల్మన్ గారి కుమారుడు దగ్గుపాటి కమలాకరరావు గారికి చెందిన డి.నెం.462/4 య.3-22సెంట్లుకు హద్దులు
తూర్పు : కొల్లి వెంకటేశ్వర్లు గారి ఆస్తి
దక్షిణం : మన్నె రామయ్యగారి ఆస్తి
ఉత్తరం : మన్నె గోపయ్యగారి ఆస్తి
పడమర : తొడారి సూర్యనారాయణ గారి ఆస్తి

2వ షెడ్యూలు : యన్.టి.ఆర్. జిల్లా, జగ్గయ్యపేట సబ్ రిజిస్ట్రారువారి యిలాకా పెనుగంచిప్రోలు మండలం, అనిగండ్లపాడు గ్రామము తాలూకు దగ్గుపాటి కమలాకరరావు కుమారుడు దగ్గుపాటి రూఫ్ చంద్ గారికి చెందిన డి.నెం.479 య.3-33సెంట్లు మింజుమలె య.2-00సెంట్లుకు హద్దులు
తూర్పు : గవర్నమెంట్ డొంక
దక్షిణం : గవర్నమెంట్ డొంక
ఉత్తరం : గవర్నమెంట్ భూమి
పడమర : పిల్ల కాలువ రోడ్డు
ఈ హద్దుల మధ్య గల పైన తెలిపిన భూమి కలదు.

పి.యల్. నరసింహారావు, బి.కాం., బి.యల్. అడ్వకేట్, నందిగామ. సెల్ నెం.9989465050

సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తతంగా ఉండాలి

- రాష్ట్ర పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ కె. పద్మావతి

ధ్వంసమైన మెట్లను పరిశీలిస్తున్న కె.పద్మావతి

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండలంలోని నార్త్ వల్లూరు ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని శనివారం రాష్ట్ర పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ కె. పద్మావతి పరిశీలించారు. ఉపకేంద్రంలో ప్రవేశించడానికి ఏర్పాటు చేసిన మెట్లు అన్ని పూర్తిగా ధ్వంసం అయ్యి, లోపల గదులలో ఏర్పాటు చేసిన ఫ్లోరింగు,టైల్స్ మొత్తం పగిలిపోయి ఎక్కడకక్కడ పెద్ద పెద్ద రంధ్రాలు ఏర్పడ్డాయి. గదిలో చెదల పుట్టలు పెట్టి పాములు సైతం నివసించటం, సిబ్బంది భయభ్రాంతులకు గురికావడం వంటి పరిస్థితులు నెలకొన్నాయి. రోగులు, గర్భిణీ స్త్రీలు ఆరోగ్యం ఉప కేంద్రంలో ప్రవేశించడానికి వీలు లేకుండా తయారయింది. ఈ క్రమంలో స్టేట్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ కే.పద్మావతి ఉపకేంద్రాన్ని పరిశీలించారు. సంబంధిత శాఖ అధికారులకు పరిస్థితిని తెలియజేసి సాధ్యమైనంత తొందరగా సబ్ సెంటర్ ను బాగు చేయించే ప్రయత్నాలు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సిబ్బంది పనితీరును,రికార్డులను పరిశీలించి సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలని, అన్ని రకాల సిబ్బంది తమ విధులను సక్రమంగా నిర్వర్తించి ప్రజలకు సేవ చేయాలని తెలిపారు. ఏఎన్ఎం వి కమలాక్షి పి హెచ్ ఎన్ పద్మావతి, అనిల్ ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

పోలుకొండలో మాట్లాడుతున్న ఎస్ఐ చంటిబాబు

స్నేహభావంతో మెలగాలి : ఎస్ఐ

ప్రజాశక్తి - గుడివాడ(నందివాడ) : ఎన్నికల అనంతరం ప్రజలు ఎంతో జాగ్రత్తగా, అన్యోన్యంగా, ఆదర్శంగా మెలగాలని నందివాడ ఎస్ఐ ఎన్ చంటిబాబు అన్నారు. ఈ సందర్భంగా శనివారం మండలంలోని పోలుకొండ గ్రామంలో ప్రజలతో ఎస్ఐ చంటిబాబు మాట్లాడుతూ ఎన్నికలలో, ఎన్నికల తదనంతరం ఎంతో సహకరించారని, అలాగే ఎన్నికల ఫలితాలలో కూడా అలాగే సహకరించి ఎలాంటి దుస్సంఘటనలు, అల్లర్లు జరగకుండా మెలగాలని కోరారు. ప్రతి ఒక్కరూ పక్క వారిపై వ్యక్తిగత దూషణలకు పోరాదని స్నేహభావంతో కలిసి మెలసి అందరూ అన్నదమ్ములు లాగా మెలగాలన్నారు. ఘర్షణలకు పోయి మీ కుటుంబాలను అల్లరి పాలు చేసుకోవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : ఏపీటీఎఫ్ కృష్ణా జిల్లా నూతన కమిటీ ఎన్నిక శనివారం స్థానిక రిటైర్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ హాల్ జరిగింది. అధ్యక్షులుగా కె. శేషగిరి, ప్రధాన కార్యదర్శిగా బి. లంకేష్ లు ఎన్నికవ్వగా గౌరవాధ్య క్షులు గా నడకుదిటి రామబ్రహ్మం, ఉపాధ్యక్షులు గా పి.భానుప్రకాశరావు, కె వి ఎన్ ఆర్ ఆర్ ప్రసాద్ వి. శివరామకష్ణ, జె. రూబెన్ , అసోసియేట్ అధ్యక్షులుగా కె..శ్రీనివాసరావు, అదనపు కార్యదర్శిగా : టి.రేణుకారావు, కార్యదర్శు లుగా జి వి సునీల్ బాబు, టి. దాసు, ఎన్. సంతోష్ కుమార్ , పి రవిబాబు,వి వెంక టేశ్వరరావు,కె. సత్యనారాయణ ,పి. సుబ్రహ్మణ్యే శ్వర రావులు ఎన్ని కయ్యారు. ఎన్నికల అధికారులుగా గుంటూరు జిల్లా నుండి కె. నరసింహారావు,జి వేళాంగిని రాజు వ్యవహరించారు. ఈ కాన్సిల్ సమావేశంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు జి. సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి తమ్ము నాగరాజు, ఐఫియా కౌన్సిల్ సభ్యులు టి. దస్తగిరి, రాష్ట్ర కాన్సిల్ సభ్యులు పి టి వి ఎస్ ఆర్ స్వామి, జి ఎస్ శు భాకరరావు, ఎస్ ఎస్ ఆర్ ,బి గుప్తా, కె శ్రీనివాసరావు, రేణుకారావు, శివరామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

దంత రోగాల పట్ల అవగాహన అవసరం

దంత పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అధ్యక్షులు కే.వి. ఆర్ కిషోర్ సారధ్యం జరిగిన శిబిరంలో వాకర్స్ సభ్యులు, గన్నవరం పట్టణ ప్రజలు దంత వైద్యుల సేవలను వినియోగిం చుకున్నారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ వాకర్స్ అసోసియే షన్ అందరి సహకారంతో అభివద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. దాతలు ముందుకు వచ్చి తోడ్పాటునం దించాలని కోరారు. స్టార్ దంత వైద్యులు గుర్రం ధన ప్రకాష్, కాట్రగడ్డ సావేరి దంత వైద్య పరీక్షలు చేశారు. తొలుత వైద్యులు దంత సమస్యలు ఏవిధంగా ఏర్పడతాయనీ, వాటి నుండి ఎలా పరిష్కరించు కోవచ్చునో వివరించారు. శిబిరాన్ని గన్నవరం సర్పంచ్ నిడమర్తి సౌజన్య ప్రారంభించి వైద్య సేవలు పొందారు. ఈ కార్యక్రమం లో ప్రముఖ న్యాయవాది తిరివీధి వెంకయ్య, ఉపాధ్యక్షులు నిడమర్తి నాగేశ్వరరావు, ఇంటర్ నేషనల్ వాకర్స్ అసోసియేషన్ నాయకులు కే.యన్.బాబూరావు, కార్యదర్శి డాక్టర్ లోయ సురేంద్ర, కోశాధికారి బోకినాల కోటేశ్వరరావు, కార్యనిర్వాహక కార్యదర్శి ధనియాల నాగరాజు, మెడికల్ ఇంచార్జులు వడ్లమూడి విజయకుమార్, పి. ప్రసాద్, ఆంజనేయులు జాస్తి ప్రసాద్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో జాతర మహోత్సవాలు

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండలంలోని అన్నవరం, చిల్లపాలెం గ్రామాలలో శ్రీ మారెమ్మ తల్లి జాతర మహెూత్సవాలు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఐదు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించుకునే శ్రీ మారెమ్మ తల్లి జాతర మహెూత్సవాలు శనివారం నాటికి రెండవ రోజుకు చేరుకుంది. రెండవ రోజు అయిన శనివారం ఉదయం పోతరాజు తండ్రి స్వామి వారికి చలిమిడి, వడపప్పు నైవేద్యంగా సమర్పించారు. డప్పు వాయిద్యాల నడుమ సాంప్రదాయబద్ధంగా పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు భక్తి శ్రద్ధలతో శ్రీ గంగానమ్మ తల్లి ఆలయం వద్ద పోతరాజు తండ్రికి నైవేద్యం సమర్పించారు. ఆనందోత్సాహాల నడుమ పండగ వాతావరణంలో ఇరు గ్రామాల ప్రజలు జాతర మహెూత్సవంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామ కమిటీ సభ్యుల పర్యవేక్షణలో అమ్మవారికి భక్తులు మొక్కుబడులు చెల్లించుకున్నారు.

జాతీయ నాయకులను స్ఫూర్తిగా తీసుకోవాలి

ఉయ్యూరులో పుస్తకపఠనంపై వివరిస్తున్న రిసోర్స్ పర్సన్ కె. నాగస్వామి

ప్రజాశక్తి-గన్నవరం : ప్రతి విద్యార్థి నాటి జాతీయ నాయకులను స్ఫూర్తిగా తీసుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉంగుటూరు మండలం లోని మానికొండ గ్రంథాలయ అధికారి ఎల్.హరికృష్ణ పిలుపునిచ్చారు. కష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో మానికొండ గ్రంథాలయం తరపున విద్యార్థులకు వేసవి శిక్షణా శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. శనివారంనాడు విద్యార్థులకు 'గ్రంథాలయాల విశిష్టత-పుస్తక పఠనం ఆవశ్యకత'పై ఆయన మాట్లాడారు. మహాత్మాగాంధీ, జవహర్‌లాల్‌నెహ్రూ, సుభాష్‌చంద్ర బోష్, అల్లూరి సీతారామరాజు, భగత్‌సింగ్, పొట్టి శ్రీరాములు తదితరులు తమ కోసం కాకుండా దేశం, సమాజం కోసం పనిచేశారని గుర్తుచేశారు. ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు మంచి ఉత్తమ గుణాలను అలవర్చుకోవటం, మంచిగా చదువుకోవటం ద్వారా జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ప్రతి విద్యార్థి తనకు నచ్చిన జాతీయ నాయకుడి వ్యక్తిత్వం గురించి తోటి విద్యార్థులకు తెలియజేయటం ద్వారా మంచి ఆదర్శభావాలు అలవడతాయన్నారు. గణితంలో పజిల్స్, సుడోకు, చదరంగం , క్యారమ్స్ వంటి మనో ఉల్లాసం కలిగించే ఆటలు నిర్వహించారు. విద్యార్థులు ఈ కార్యక్ర మంలో పెద్దఎత్తున పాల్గొని ఉత్సాహంగా గడిపారు.

గన్నవరంలో డ్రాయింగ్ పోటీలు : గన్నవరం శాఖా గ్రంథాలయంలో 'వేసవి శిక్షణ శిబిరంలో" భాగంగా శనివారం పుస్తక పఠనము, డ్రాయింగ్ పోటీలు, నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్ర ప్రభుత్వ పౌర గ్రంథాలయ శాఖ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతులు అవనిగడ్డలోని ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో కూడా నిర్వహిస్తున్నారు. శనివారం నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు పుస్తక పఠనం, కథలు చెప్పడం, చదవడం, చిత్రలేఖనం తెలుగు పద్యాలు పాటలు విద్యార్థులకు నేర్పించారు. ఉపాధ్యాయులు డి దీపిక, పి ఉష కే స్నేహ ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు పలు అంశాలలో తర్ఫీదు ఇచ్చారు. గ్రంథాలయ అధికారి జే ప్రభుదాస్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

ప్రజాశక్తి-ఉయ్యూరు : విద్యార్థి దశనుంచి గ్రంథాలయాలను ఉపయోగించుకుని విజ్ఞానం సమపార్జించుకోవాలని రిసోర్స్ పర్సన్ కె నాగస్వామి అన్నారు. ఉయ్యూరు శాఖా గ్రంథాలయంలో జరుగు తున్న వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా శనివారం విద్యార్థులకు గ్రంథాలయాల ఉప యోగాలు తెలియజేసి పుస్తక పఠనం వల్ల కలిగే ప్రయోజనాలు తెలి యజేశారు. గ్రంథా లయ అధికారి రమణి పాల్గొన్నారు.

మానికొండలో డ్రాయింగ్ పోటీల్లో పాల్గొన్న చిన్నారులు

అవనిగడ్డలో...

ఘనంగా మండలాభిషేక మహోత్సవం

ప్రజాశక్తి-ఉయ్యూరు : వేణుగోపాలస్వామి, పంచపట్టాభి రామ స్వామి ఆలయంలో శనివారం లోక కళ్యా ణార్ధం మండలా భిషేకం కన్నుల పండువగా నిర్వహిం చారు. ఉయ్యూరు పట్టణంలో నూతనం గా నిర్మించిన దేవాలయాల్లో వేణు గోపాల స్వామి, పంచ పట్టాభిరామస్వామి, రాజ్యలక్ష్మి ఇతర పరివార దేవతల విగ్రహాలు పునః ప్రతిష్ట చేసి 40 రోజులు అయిన సందర్భంగా దేవతా మూర్తులకు లోక కళ్యాణార్ధం మండలాభిషేకం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలుపూజలు, హెూమం జరిపిం చారు. ఆలయ పాలక మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలు విస్మరించిన అధికారులు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి - అజిత్ సింగ్‌నగర్ : విజయవాడ 60 డివిజన్ సింగ్ నగర్ పరిధిలో వాంబే కాలనీలో చిగురుపాటి బాబురావు సిపిఎం నేతలతో కలిసి ఇంటింటికి ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. బిజెపి, టిడిపి, వైసిపి ఇచ్చిన డబ్బును తిరస్కరించి నిజాయితీగా నిలబడిన కార్యకర్తలను బాబూరావు అభినందించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మోడీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని వివిధ దశల ఎన్నికల్లో బిజెపి మోడీ గ్రాఫ్ పడిపోతుందని 400 సీట్లు వస్తాయని మోడీ ప్రజలను మోసగిస్తున్నారని అన్నారు. వాస్తవ పరిస్థితి భిన్నంగా ఉందన్నారు. ప్రజల మధ్య విద్వేషాలు రగిల్చి లబ్ధి పొందాలని మోడీ బిజెపి తీవ్రంగా ప్రయత్నిస్తుందన్నారు. దేశవ్యాప్తంగా మార్పులు వస్తున్నా మన రాష్ట్రంలో టిడిపి, వైసిపి ఇంకా బిజెపి మోడీకి అంటకాగటం సిగ్గు చేటన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోను వైసిపి టిడిపిలు నోట్లతో రాజకీయాలు చేశాయన్నారు. సిపిఎం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. ఎన్నికల అవసరం తర్వాత ప్రజలను గాలికి వదిలేయటం ఇతర పార్టీల నాయకుల తీరు అన్నారు. ఎన్నికల పేరుతో ప్రభుత్వ యంత్రాంగం ప్రజా సమస్యలను విస్మరించిందన్నారు. ప్రజా ప్రతినిధులుగా ఉన్నవారు వారి బాధ్యత నిర్వహించడంలో వైఫల్యం చెందారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రజల అత్యవసర

సమస్యలను ఇబ్బందులను అధికారులు పాలకులు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పోలింగ్ ముందు హడావుడి చేసిన యంత్రాంగం నేడు నత్త నడకన సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు కె.దుర్గారావు, ఎస్కే పీర్ సాహెబ్, కళ్యాణ్, ఓంకార్ రంగస్వామి సూరప్ప కూడా రవి అప్పన్న డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

అన్నప్రసాద వితరణ దృశ్యం

వాసవీ జయంతోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - వత్సవాయి : మండల కేంద్రమైన వత్సవాయిలో వైశాఖ శుద్ధ దశమి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారి జన్మది నోత్సవ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొగ్గవరపు వెంకట రాజారావు ఆధ్వర్యంలో వత్సవాయి గ్రామంలో వెంచేసి ఉన్నటువంటి మహామేరు శ్రీ చక్ర వాసవి కన్యకా పరమేశ్వరి దేవి సహిత నవ ఉప ఆలయాల క్షేత్రం ప్రాంగణంలో ఉదయం గోపూజ, మామిడి ఫలాలతో ప్రత్యేక సహస్రనామార్చన, మహిళలచే సామూహిక కుంకుమ పూజలు, తీర్థ ప్రసాద వినియోగం, అన్నప్రసాద వితరణ, కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోలాపూర్ణ చంద్రరావు, దేవి ఆలయం కమిటీ చైర్మన్ కొత్త వెంకట నరసింహారావు, మండల మహిళా అధ్యక్షురాలు అడ్డగిరి కళావతి, బొగ్గవరపు రమాదేవి, దుగ్గి శైలజ, కొత్త ఆదిలక్ష్మి, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

బాధితుడికి పరామర్శ

ప్రజాశక్తి వత్సవాయి : మండలం లోని భీమవరం గ్రామానికి చెందిన గ్రామ టిడిపి నాయకుడు వసంత శ్రీనివాసరావు ఈ మధ్య కాలంలో ప్రమాదవ శాత్తు కాలు ఫ్రాక్చర్ అయింది. చికిత్స అనంతరం ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయిన శ్రీనివాసరావును శనివారం భీమవరం గ్రామంలో వారి గృహానికి టిడిపి జాతీయ కోశాధికారి శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భీమవరం గ్రామ టిడిపి, బిజెపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మ్యూజియం ఉపయోగాలపై అవగాహన

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల శాఖా గ్రంథాలయంలో శనివారం వేసవి విజ్ఞాన కేంద్రంలో అంతర్జాతీయ మ్యూజియం డే కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా కంచికచర్ల హైస్కూల్ తెలుగు మాస్టర్ ఎస్‌కె ఇస్మాయిల్ విద్యార్థులకు మ్యూజియం ఉపయోగాల గురించి అవగాహన కల్పించారు. క్రాఫ్ట్ టీచర్ ఎమ్.కనకారావు విద్యార్థులకు క్రాఫ్ట్ వర్క్ నేర్పించారు. కవి, డ్రాయింగ్ మాస్టర్ సర్వేశ్వర రావు డ్రాయింగ్ నేర్పించారు. యోగా మాస్టర్ ఎమ్.మాణిక్యాలరావు విద్యార్థులకు యోగాసనాలు నేర్పించారు. అనంతరం విద్యార్థులు పుస్తక పఠనం చేసి, చెస్‌పై శిక్షణ పొందారు. విద్యార్థులచే ఆటలు ఆడించి, పాటలు పాడించారు. ఈ కార్యక్రమాన్ని గ్రంథాలయాధికారి అల్లూరు రామచంద్రుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రిటైర్డ్ లైబ్రేరియన్ రంగిశెట్టి వెంకటేశ్వర్లు, బి.డి.సి నిర్వాహకుడు యూ.శ్రీనివాసరావు తదితరుల పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న తెలుగు మాస్టర్ ఇస్మాయిల్

సిపిఎం సీనియర్ కార్యకర్త మృతి

ప్రజాశక్తి - తిరువూరు : సిపిఎం సీనియర్ కార్యకర్త షేక్ పెంటు (58) అనారోగ్యంతో మృతి చెందారు. అయన కొంతకాలం నుండి కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ శనివారం ఉదయం తిరువూరు పట్టణంలోని లైన్ బజారులో గల తన నివాసంలో మృతి చెందారు. ఆయనకు భార్య కుమారుడు, కుమార్తె ఉన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు ఎస్.నాగేశ్వరరెడ్డి, గుళ్లపల్లి వెంకటరత్నం ఆయన మృతదేహంపై పార్టీ పతాకాన్ని కప్పారు. పట్టణ కార్యదర్శి మేకల నాగేంద్రప్రసాద్

నాయకులు కూరపాటి వెంకటరత్నం, ఆకుల రవి, షేక్ మస్తాన్, పంతంగి శ్రీనివాసరావు, సాంబారు వెంకటేశ్వర్లు, ఎస్వీ భద్రం, అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం నాయకులు ఎస్.కుమారి, ఎం.రవి కుమారి, పంతంగి తులసిరాణి తదితరులు విప్లవ జోహార్లు అర్పించారు. పెంటు ప్రజాతంత్ర ఉద్యమాల్లో స్వర్గా పాల్గొనటమే కాకుండా తాళాల మెకానిక్‌గా మంచిపేరు తెచ్చుకున్నారని నాయకులు పేర్కొన్నారు. సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు బి.అర్.తులసీరావు పెంటు మృతి పట్ల దిగ్భ్రంత వ్యక్తం చేశారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటన్నారు. పెంటుతో పాటు ఆయన సోదరుడు మస్తాన్ పార్టీ కార్యక్రమాల్లో, ప్రజా సమస్యలపై జరిగే ఉద్యమాల్లో ముందు పీఠాన నిలబడే వారన్నారు. అనంతరం పార్టీ నాయకుల, కార్యకర్తల, బంధువులు, స్నేహితులు నడుమ అంతిమయాత్ర నిర్వహించారు.

పుస్తక పఠనం అలవర్చుకోవాలి

ప్రజాశక్తి - తిరువూరు : విద్యార్థులు పాఠ్య పుస్తకాలతో పాటు విజ్ఞానదాయక పుస్తక పఠనం కూడా అలవరచుకోవాలని తిరువూరు గ్రేడ్-1 శాఖా గ్రంధాలయాధికారిణి పద్మావతి సూచించారు. స్థానిక గ్రంథాలయంలో శనివారం వేసవి శిక్షణ తరగతులలో భాగంగా పెద్ద బాలశిక్ష, జనరల్ నాలెడ్జ్ పుస్తకాల పఠన ప్రయోజనాలను వివరించారు. ప్రతిరో జు కనీసం ఒక గంట సేపు పుస్తకాలు, వార్తా పత్రికలు చదివితే విజ్ఞానం పెంపొందించు కోవచ్చునని, గ్రంథాల యాల్లో అన్ని పుస్తకాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. వేసవి సెలవులు ముగిసే వరకు ఈశిక్షణ కొనసాగుతుందన్నారు.

మజ్జిగ, పులిహోర పంపిణీ

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్లలో వేసవి కాలం సందర్భంగా ప్రతిరోజు వాసు యువసేన ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. శనివారం వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదినోత్సవ సందర్భంగా విశేషంగా పులిహోర రవ్వకేసరి ప్రసాదాలుగా పంపిణీ చేశారు. దాతలు మారేమల్ల సతీష్ మాటూరు చెన్నకేశవ సహాయ సహకారాలతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి యువసేన అధ్యక్షులు జూలూరు విశ్వనాథం పమిడిమర్రి పవన్ చందులూరి శ్రీకాంత్ దివ్వెల అనుదీప్ పెరుమాల యశ్వంత్ దొడ్డ మహేష్ వేములపల్లి ఈశ్వరరావు తదితర ఆర్యవైశ్య సోదరులు పాల్గొన్నారు.

బెదిరింపులపై ఫిర్యాదు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి గ్రామానికి చెందిన లంకపల్లి అమిత్ రెడ్డి అనే వ్యక్తి వ్యాపారం చేసుకుని జీవనం కొనసాగిస్తున్నాడు. ఈయనకు ఫేక్ ఫోన్ కాల్స్ చేసి వివిధ బాంక్ అకౌంట్లకు సుమారు రూ.1.50 లక్షలు జమ చేయించుకున్నట్లు వారిపై ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వారి కథనం ప్రకారం ఈ నెల 16న సుమారు ఉదయం 10:45 గంటలకు తనకు ఒక ఫోన్ నెంబర్ నుండి తన ఫోన్ వచ్చినట్లు ఫోన్ చేసిన వ్యక్తి అతని పేరు రవి కుమార్ అని ఎఫ్ఈడిఈఎక్స్ ముంబై బ్రాంచ్ నుంచి ఫోన్ చేస్తున్నానని చెప్పారు. 'మీకు ఈ నెల 13న ముంబై నుంచి తైవాన్‌కి ఒక పార్సెల్ బుక్ అయిందని చెప్పారు. అందులో ఐదు పాస్‌పోర్ట్‌లు, మూడు బ్యాంక్ క్రెడిట్ కార్డ్స్, 140 గ్రాముల ఎండిఎంఎ నాలుగు కేజీల బట్టలు, ఒక లాప్‌టాప్ ఉన్నట్లు ఆ పార్సిల్ ప్రస్తుతం ముంబై నార్కోటిక్స్ బ్రాంచ్‌లో ఉన్నాయని తెలిపారు. సదరు పార్సెల్ మీది కాకపోతే సైబర్ క్రైమ్‌లో రిపోర్ట్ చేయడానికి కాల్ కనెక్ట్ చేస్తానని చెప్పి ఒక నెంబర్‌కు కాల్ కనెక్ట్ చేశారు. ఆ కాల్‌లో ఒక వ్యక్తి ముంబై సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ నుంచి ప్రకాష్ కుమార్ అంటూ ఫిర్యాదు దారినితో మాట్లాడారు. ఫిర్యాది ఆధార్ నెంబర్‌పై ముంబైలోని మూడు బ్యాంక్ అకౌంట్లు ఉన్నట్లు తెలంగాణలో ఒక బ్యాంక్ అకౌంట్, కోల్ కత్తాలో ఒక బ్యాంక్ అకౌంట్ ఉన్నట్లు చెప్పారు. ఫిర్యాదిపై నార్కోటిక్స్ కేసు నమోదు అయినట్లు ఈ కేసులు ఎత్తివేయాలంటే వారికి డబ్బులు పంపాలని వివిధ అకౌంట్లకు సుమారు లక్ష యాభై వేల రూపాయలు ట్రాన్స్ఫర్ చేయించుకున్నట్లు తెలిపారు'. ఈ మేరకు బాధితుడు ఫిర్యాదులో ఈ వివరాలు పేర్కొన్నారు. ఇచ్చిన ఫిర్యాదుపై ఉమెన్ ఎస్ఐ బి.అనూష కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఇబ్రహీంపట్నం సిఐ ఎం.సత్యనారాయణ తెలిపారు.

ఓట్ల లెక్కింపు సందర్భంగా

దౌర్జన్యాలకు పాల్పడితే చర్యలు

టూటౌన్ సిఐ గణేష్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : జూన్ 4వ తేదీన జరగనున్న ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని టూటౌన్ సిఐ గణేష్ తెలిపారు. 2024సం. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల లెక్కింపు నిర్వహణకు ప్రజలకు మేమున్నాము అనే భరోసా ఇచ్చేందుకు నగర పోలీస్ కమిషనర్ పిహెచ్‌డి.రామకష్ణ ఆదేశాల మేరకు డి.సి.పి. హరికృష్ణ, వెస్ట్ డివిజన్ ఎ.సి.పి. మురళీ కృష్ణారెడ్డి పర్యవేక్షణలో, టూటౌన్ ఇన్‌స్పెక్టర్ టి.గణేష్ ఆధ్వర్యంలో పోలీస్‌స్టేషన్‌లో శనివారం వివిధ పార్టీలకు చెందిన గ్రామ, మండల స్థాయి నాయకులతో సమావేశం నిర్వహించారు. జూన్ 4న ఎన్నికలకు సంబంధించి ఓట్ల లెక్కింపు సందర్భంగా

వివిధ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించిన టూటౌన్ సిఐ గణేష్

ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా, ప్రజల శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా నడుచుకోవద్దని తెలిపారు. లేనిపక్షంలో పోలీసులు తీసుకొనే కఠినమైన చర్యలకు బాధ్యత వహించవలసి వస్తుందని సిఐ గణేష్ హెచ్చరించారు.

ఆరాధనోత్సవం

జగ్గయ్యపేట : క్రమ సాధనతో దివ్యానందమైన మోక్ష స్థితిని ఎవరైనా జీవిత కాలంలోనే సాధించవచ్చని స్థానిక సదాశివబ్రహ్మేంద్ర స్వామి ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ రామానంద సరస్వతి స్వామి అనుగ్రహ భాషణం కావించారు. శనివారం చిల్లకల్లు గ్రామ సమీపంలో సదాశివ బ్రహ్మేంద్ర స్వామి ఆశ్రమంలో సదాశివ బ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తీర్థప్రసాదాల వినియోగం, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ ప్రతినిధులు రాజ్యలక్ష్మి, బసవారావు, కర్లపాటి వెంకట శ్రీనివాసరావు, ఆశ్రమ మేనేజర్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

పశుపోషణపై ఆసక్తి అభినందనీయం

- కృష్ణామిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు



యువపాడిరైతు సృజన్‌ను సత్కరిస్తున్న చలసాని ఆంజనేయులు

ప్రజాశక్తి-ఉయ్యూరు : విద్యావంతులైన యువకులు పాడి పరిశ్రమ వైపు ఆకర్షితులు కావడం అభినందనీయమని కృష్ణామిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. కాటూరుకు చెందిన వి సృజన్ ఇంజనీర్ గ్ పూర్తి చేసి ఓసాఫ్ట్వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తూ పశుపోషణపై ఆసక్తితో రెండు గేదెల పోషణ చేస్తూ కృష్ణా మిల్క్ యూనియన్ కాటూరు పాల కేంద్రానికి ప్రతిరోజు 6 లీటర్ల పాలు సరఫరా చేస్తున్న నేపథ్యంలో శనివారం మిల్క్ యూనియన్ అధ్యక్షుడు పాలకే ంద్రాన్ని సందర్శించి సృజన్ గురించి వివరాలు సిబ్బంది ని అడిగి తెలుసుకున్నారు. పాడిరైతుల సంక్షేమం కోసం యూనియన్ అమలు చేస్తున్న పథకాలు, పాలధర తదితర అంశాలపై సృజన్ అభిపాయం అడిగి తెలుసుకున్నారు. పాడిరైతులకు యూనియన్ అందిస్తున్న పాలసేకరణ ధర, బోనస్, సంక్షేమ పథకాలు, టెక్నికల్ ఇన్పుట్స్ ఎంతగానో ఉపయోగనో తోడ్పడుతున్నాయని సజన్ తెలియజేశారు. పాడిపరిశ్రమపై ఉన్న మక్కువతో భవిష్యత్తులో మరిన్ని పశువులు సమకూర్చుకుని డె యిరీఫామ్ ఏర్పాటుచేయాలన్నది లక్ష్యమని చైర్మన్కు వివరించారు. పశువుల మరిన్ని ఏర్పాటుచేసుకుని పరిశ్రమ విస్తరింపజేసేందుకు యూనియన్ తరపున సహాయ సహ కారాలు అందిస్తామని, విద్యావంతులైన యువకులు పాడిరంగంవైపు ఆకర్షితులు కావడం అభినందనీయమని సజన్ను ఆదర్శంగా తీసుకుని యువకులు ముందుకు వచ్చి డెయిరీ ఫారమ్లు ఏర్పాటుచేసి పాడి పరిశ్రమ అభివద్ధికి తోడ్పలని చైర్మన్ పిలుపుని చ్చారు. ఈసందర్భంగా సజన్ ను ఘనంగా సత్కరించి ప్రోత్సహించారు.

ఇరిగేషన్ డి ఈ రవికిరణ్ కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

పంట కాల్వలకు మరమ్మతులు చేపట్టాలని వినతి

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలోని పంట కాలువలకు మరమ్మత్తులు చేపట్టాలని కోరుతూ టిడిపి, జనసేన, బిజెపి పార్టీలకు చెందిన నాయకులు ఇరిగేషన్ శాఖ డీఈ రవికిరణకు వినతి పత్రం అందజేశారు. శనివారం పులిగడ్డ ఇరిగేషన్ కార్యాలయంలో డిఈని కలిసి జూన్ నెల నుండి ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులు వ్యవసాయ పనులు చేపట్టేందుకు అనుకూలంగా పంట కాలువలు మురుగు కాలువలు మరమ్మతులు వెంటనే చేపట్టాలని కోరుతూ అందు లోను అత్యవసరంగా మరమత్తులు చేయాల్సిన కాలువల పనులను సైతం వినతి పత్రంలో పొందుపరిచారు. అదేవిధంగా పులిగడ్డ క్యాంపు బెల్ అక్విడెక్టు మరమ్మతులు పనులు కూడా చేపట్టవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అధ్యక్షులు గుడివాడ శేషుబాబు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు యా సం చిట్టిబాబు, బిజెపి నియోజకవర్గ కో కన్వీనర్ టీవీ గిరి, మాజీ ఎంపీపీ ది ర్ల ప్రసాద్, టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి కర్ర సుధాకర్, ఎంపిటిసి సభ్యులు బొప్పన భాను, నాగాయలంక మండల తెలుగు యువత అధ్యక్షులు మేడికొండ విజయ్ తదితరులు పాల్గొన్నారు

అవనిగడ్డలో భారీ వర్షం

ప్రజాశక్తి-అవనిగడ్డ : మూడో రోజు కూడా అవనిగడ్డలో భారీ వర్షం నమోదయింది. గత మూడు రోజుల నుండి అవనిగడ్డలో విపరీతంగా వర్షం కురుస్తుంది. అందులో భాగంగా శనివారం 12 గంటలకు ప్రారంభమైన వర్షం ఒకటిన్నర వరకు కురుస్తూనే ఉంది. దీనితో అవనిగడ్డ రహదారులన్నీ జలమయం కాగా పల్లప్రాంతాల్లో వర్షపు నీరు చేరాయి. ప్రభుత్వ కార్యాలయాలు ఎస్‌టిఓ ఆఫీస్ చుట్టూ వర్షపు నీరు చేరింది. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడ ˇవచ్చు అని వాతావరణ శాఖ హెచ్చరించడంతోపాటు ఈ నెల 24 వరకు భారీ వర్షాలు కురవవచ్చునని అధికారులు హెచ్చరిస్తున్నారు. దీనితో కొన్ని పంటలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది దీనిపై రైతులను వాతావరణ శాఖ అధికారులు అప్రమత్తం చేస్తున్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు : సిఐ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని టూటౌన్ సిఐ గణేష్ తెలిపారు. విజయవాడ పశ్చిమ నియోజక వర్గం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెస్ట్ ఏసీపీ మురళికృష్ణ ఆధ్వర్యంలో శనివారం పాతబస్తీ ఇస్లాం పేట, చేపల మార్కెట్ ప్రాంతాల్లో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా టూ టౌన్ సీఐ గణేష్ మాట్లాడుతూ. పాతబస్తీ పంజా సెంటర్, గాంధీ బొమ్మ సెంటర్ ప్రాంతాలు సమస్యాత్మక ఏరియాలుగా పరిగనించామన్నారు. సెన్సిటివ్ ఏరియాస్‌లో ప్రజలకు భరోసా కల్పించడం కోసం నాగాలాండ్ ఫోర్స్, టూ టౌన్ పోలీసులతో ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నా మన్నారు. ఎన్నికల ముగిసిన అనంతరం జూన్ 4వ తేదీ ఎన్నికల కౌంటింగ్ జరుగుతుందని, అప్పటి వరకు ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. విజయవాడ కమిషనరేట్ పరిధిలో 144వ సెక్షన్ అమలులో ఉందన్నారు. కావున రోడ్లపై నలుగురికి మించి ఎక్కువగా గుంపులు గుంపులుగా ఉండకూడదన్నారు.

ఫ్లాగ్ మార్చ్‌లో టూ టౌన్ సిఐ గణేష్, సిబ్బంది

అకాల వర్షానికి మొక్కజొన్న రైతు కుదేలు

- పంట చేతికొచ్చే సమయంలో వర్షం దెబ్బ
- కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని వినతి

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : ఇటీవల కురిసిన అకాల వర్షం మొక్కజొన్న రైతును నిండా ముంచింది. కష్టనష్టాలకోర్చి పండించిన పంట చేతికొచ్చిన సమయంలో వర్షానికి తడిసిపోవడం వలన రైతు నిలువనా మునిగిపోయాడు. తడిసిన మొక్కజొన్న పంటను ఆరబెట్టుకోవడానికి రైతు పడుతున్న పాట్లు వర్ణనాతీతంగా తయారయ్యాయి. మండలంలో 3230 ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగయింది. ఇందులో 60 శాతం మంది రైతులు తమ పంటను సకాలంలో మార్కెట్కు తరలించుకున్నారు. ఈనెల 15వ తారీకు నుంచి అకాల వర్షాలు మండలంలో కురిసాయి. అప్పటికే చాలామంది రైతులు తమ మొక్కజొన్న పంటలను మిషన్లతో కోయించి ఆరబెట్టుకునే దశలో ఉన్నారు. ఈ క్రమంలో ఒక్కసారిగా కురిసిన వర్షానికి పంట తడిసిపోయింది. రైతులు ఈ తడిసిన మొక్కజొన్న పంటలను ఆరబెట్టి మార్కెట్ చేసుకోవడానికి నానా ఇబ్బందులు పడుతున్నారు. మెరక ప్రాంతాల్లో వరదాలపై ఆరబెట్టి పంటను కూలీలతో తిరగవేస్తూ నిత్యం అదేపనిగా కష్టపడాల్సిన పని ఏర్పడిందని తెలుపుతున్నారు. గత నాలుగు రోజులుగా ఏదో ఒక సమయంలో వర్షం పడుతూనే ఉందని పంటలను కూలీలతో తిప్పుతూ ఆరబెట్టడం నిత్య కత్యం అయిపోయిందని తెలుపుతున్నారు. ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడం వలన దళారులు తమ పంటను మద్దతు ధర కన్నా తగ్గించి కొంటున్నారని తెలిపారు.

వర్షంతో అదనపు ఖర్చు

బడుగు పోతురాజు, వల్లూరుపాలెం,

ఆరు ఎకరాల మొక్కజొన్న సాగు చేశాను. ఎకరాకు రూ.30 వేల వరకు ఖర్చు పెట్టాను. ఈ అకాల వర్షం కారణంగా పంటను ఒకచోటకు తరలించి అద్దెకు పరదాలను తీసుకువచ్చి వాటిపై ఆరబెట్టడం వల్ల అదనంగా ఖర్చు భారం పెరిగింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు పంటను కూలీలతో తిరగేసి ఆరబెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. కూలీల ఖర్చు పరదాల ఖర్చు అదనంగా రైతు భరించాల్సి వస్తుంది. దీనికి తోడు దళారులు మద్దతు ధర కన్నా తగ్గించి కొంటున్నారు దిక్కుతోచని స్థితిలో తమ పంటను అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం తోటలవల్లూరు మండలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైతులకు ఆదుకోవాల్సిన పరిస్థితి ఉంది.

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

బందెల కోటేశ్వరరావు, రొయ్యూరు

ఐదు ఎకరాల పొలంలో మొక్కజొన్న పంట సాగు చేశాను. పంట కోత కోసి ఆరబెట్టిన సమయంలో అకాల వర్షం వల్ల పూర్తిగా తడిసి మద్దయింది. దీనిని ఆరబెట్టడానికి నానా ఇక్కట్లు పడి ఆరబెట్టినప్పటికీ మార్కెట్లో దళారులు మద్దతుగా ధర కన్నా తగ్గించి కొంటున్నారు. ఇదే అదనగా భావించి రైతును నిలువునా దోస్తున్నారు. ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయకపోవడమే ఈ దుస్థితికి కారణం. ఈ వైపరీత్యాల వల్ల రైతులు మానసికంగా, భౌతికంగా కుంగిపోతున్నారు. అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి పంటలను పండిస్తున్నాము. పంటలు చేతికి వచ్చే టైం లో ప్రకతి వైపరీత్యాలు దానికి తోడు ప్రభుత్వాలు రైతులను పట్టించుకోకపోవడం వలన రైతు ఆదాబ్ పాతాళానికి నొక్కబడుతున్నాడు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను.

మద్దతు ధరకు కొనాలి

రైతు మోర్ల శ్రీహరి, రొయ్యూరు

ఎకరంన్నర మొక్కజొన్న పంట సాగు చేశాను. వారం రోజుల క్రితం పంటను కోసి ఆరబెట్టాను. పంటను అమ్ముకుందామని ఆర్ బి కే కేంద్రం అధికారులను అడగగా ఎన్నికలు అనంతరం కొంటామని చెప్పారు. ఎన్నికలు అయిపోయి వారం గడుస్తున్నా పంటను కొనే నాథుడు లేడు. ఆర్ బి కే కేంద్రం వారు ఈ క్రాఫ్ట్ చేయించి మద్దతు ధరకే పంటను కొంటానన్నారు. మండలంలో కనీసం ఎక్కడా కూడా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయలేదు. మీ పంటను మీరే అమ్ముకోండి అని అంటున్నారు. అనుకోని విధంగా కురిసిన వర్షానికి పంట తడిసింది. ఇదే ఆదనగా భావించి దళారులు తమ పంటను మద్దతు ధర కన్నా రూ.300నుంచిరూ.400ధర తగ్గించి అడుగుతున్నారు. మా గోడు విని పట్టించుకునేవారు కరువయ్యారు. ప్రభుత్వం స్పందించి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి మద్దతు ధరకు మొక్కజొన్నను కొని రైతులను ఆదుకోవాలని కోరుకుంటున్నాం.

అక్రమ వెంచర్లకు అడ్డా నందిగామ

ప్రభుత్వ భూమి కబ్జా - మామూళ్ల మత్తులో అధికారులు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణంలో ప్రభుత్వ భూమిని సైతం రియాల్టర్లు ఆక్రమించి ప్లాట్‌లుగా అమ్ముకుంటున్నారు. రెవెన్యూ, మున్సిపల్ అధికారులు మొద్దు నిద్రలో ఉన్నారు. నందిగామ పట్టణం అక్రమ వెంచర్లకు అడ్డాగా మారింది. ప్రభుత్వ భూమిని కూడా ప్లాట్లుగా మార్చి సొమ్ము చేసుకుంటున్నారు. నందిగామ నగర పంచాయతీ పరిధిలో చందాపురం రోడ్డులో ఫ్రెండ్స్ బార్ అండ్ రెస్టారెంట్ ఎదురుగా ఎటువంటి మున్సిపల్, రెవెన్యూ అనుమతులు లేకుండా భారీగా అక్రమ లే అవుట్లు ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు వెలిశాయి. ఈ లే అవుట్లలో ప్రభుత్వ భూమి సుమారు 90 సెంట్లు ఉన్నట్లు సమాచారం. అయినా ఆర్డిఓ, మున్సిపల్ అధికారులు, తహశీల్దార్ నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. 817, 818 సర్వే నంబర్లో సుమారు 90 సెంట్లు ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకోవాలని పలువురు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయగా, గత తహశీల్దార్ దర్యాప్తు చేసి చర్యలు చేపట్టేలోగా ఆయన బదిలీ అయ్యారు.

నగర పంచాయతీ పరిధిలో అనాసాగరం ఊరి చివర జాతీయ రహదారిని ఆనుకుని మాజీ మున్సిపల్ చైర్మన్ భర్త (లేటు) ఎటువంటి మున్సిపల్, రెవెన్యూ అనుమతులు లేకుండా భారీ అక్రమ లే అవుట్ వేశారు. ఈ అక్రమ లే అవుట్‌పై మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు కన్నెత్తైనా చూడరు. చందాపురం వాగును ఆనుకొని వాగుకు సంబంధించిన ముంపు ప్రాంతం అని చూడకుండా వాగు పోరంబోకును సైతం ఆక్రమించి లే అవుట్ వేశారు. అయినా అధికారులు పట్టించుకోవటం లేదు. దీనిపై నందిగామ ఆర్‌డిఓ రవీంద్రరావు, మున్సిపల్ కమిషనర్, తహశీల్దార్ సమగ్ర విచారణ చేసి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అక్రమ లే అవుట్లపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేశారు.

జగన్‌ను కలిసిన ఎంఎల్‌సి

ప్రజాశక్తి - నందిగామ : నంది గామ ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి విదేశీ పర్యటనకు బయలు దేరగా శుక్రవారం రాత్రి గన్నవరం విమా నాశ్రయంలో మర్యాద పూర్వకంగా కలిసి వీడ్కోలు ఉమ్మడి కృష్ణాజిల్లా శాసనమండలి సభ్యులు మొండితోక అరుణ్ కుమార్ పలికారు. ఈ కార్యక్రమంలో ఇతర మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు లక్ష్మణరావు పరామర్శ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ఇటీవల జరిగిన వేరు వేరు రోడ్డు ప్రమా దాల్లో గాయపడి కోలు కుంటున్న ఉపాధ్యా యులు పులి శ్రీనివాస రావు, ఏజె. గోవిందన్‌ను ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణ్‌రావు శనివారం పరామర్శించారు. మార్చి నెలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుచూ అకాల మరణం పొందిన పి.పాపారావు మాస్టర్ కుటుంబ సభ్యులను, ఇటీవల స్వర్గస్తులైన యుటిఎఫ్ నాయకులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు షేక్ అబ్దుల్ ఘని మాస్టర్ కుటుంబ సభ్యులను లక్ష్మణరావు పరామర్శించారు. షేక్ అబ్దుల్ ఘని మాస్టర్, పోపూరి పాపారావు చిత్రపటాలకు ఎమ్మెల్సీ లక్ష్మణరావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు ఎం.కష్ణయ్య, జె.సుధానంద్, పల్లవి, భాష, నరసింహారావు తదిత ఉపాధ్యాయులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వాసవీ అమ్మవారి వేడుకలు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణం లోని శ్రీపురంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదిన వేడుకలు శనివారం ప్రారంభమయ్యాయి. ఆలయంలో ఆలయ అర్చకులు మణికంఠ కేతన్ పాండే ఆధ్వర్యంలో వేదోక్తంగా అమ్మవారికి వేదమంత్రోచ్ఛారణ నడుమ 108 కలశాలతో అభిషేకం చేయించారు. ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

కొనసాగుతున్న వేసవి శిక్షణా తరగతులు

జగ్గయ్యపేట : ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాల య సంచా లకుల వారి ఆదేశాల నూసా రం పట్టణం లోని గ్రేడ్ 1 శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణా తరగతులు రెండోరోజు శనివారం ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు విద్యార్థులచే పుస్తక పఠనం, కథల పుస్తకాలు జీవిత చరిత్రలు చదివిం చారు. ఇంగ్లీష్ ఉపాధ్యా యులు వినోద్‌బాబు ఇంగ్లీష్ గ్రామర్, స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పించారు. రేణుక జనరల్ నాలెడ్జి ప్రశ్నలు నేర్పించారు. ఈ సందర్భంగా కృష్ణా గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు గ్రూప్ 2కి సంబంధించి ఆంధ్రుల సామాజిక సాంస్కృతిక చరిత్ర 10 పుస్తకాలు గ్రంథాలయానికి బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల యుటిఎఫ్ ఉపాధ్యాయ నాయకులు ఎం.కృష్ణయ్య, గ్రంథాలయ అధికారి ఆలేటి ప్రభ, సిబ్బంది జె.శ్యామల, సత్యవతి, రమేష పాల్గొన్నారు.

మెరిట్ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు

ఎంఎల్‌సి కెఎస్.లక్ష్మణరావు పంపిణీ

ప్రశంసా పత్రాలు అందుకున్న విద్యార్థులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని గ్రేడ్ 1 గ్రంథాలయంలో శనివారం యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా సహాధ్యక్షులు ఎం.కృష్ణయ్య అధ్యక్షతన జగ్గయ్యపేట, పెనుగంచిప్రోలు మండలాల స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో చదివి ఈ సంవత్సరం పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు చేతుల మీదుగా విద్యార్థులకు మెమెంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ పదో తరగతి అనంతరం విద్యార్థులందరూ మంచి క్రమశిక్షణ కలిగి ఉండి ఒక ప్రణాళికబద్ధంగా చదివితే జీవితంలో ఒక మంచి స్థానానికి ఎదిగే అవకాశం ఉంటుందని, పదో తరగతి పాస్ అయిన విద్యార్థులు ట్రిబుల్ ఐటీకి ప్రాధాన్యత ఇచ్చి కోర్సు పూర్తి చేసినట్లయితే మంచి ఉద్యోగ అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా పేద విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో పెనుగంచిప్రోలు మండల స్థాయి విద్యార్థులకు జిల్లేపల్లి నాగరత్నం జ్ఞాపకార్థం వారి కుమారుడు జిల్లేపల్లి సుధానంద్ సౌజన్యంతో జగ్గయ్యపేట మండల స్థాయి విద్యార్థులకు దారా పుల్లయ్య (రిటైర్డ్ కోర్టు ఉద్యోగి) జ్ఞాపకార్థం వారి కుమార్తె దారా కోమలి సౌజన్యంతో మెమొంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల విద్యాశాఖాధికారి ఎల్ నాగరాజు, గ్రంథాలయ అధికారిణి ఆలేటి ప్రభ, యుటిఎఫ్ నాయకులు ఎం కృష్ణయ్య, జె.సుధానంద్, షేక్ హుస్సేన్, జి పల్లవి, జి ముక్తేశ్వరరావు, అల్లిక నరసింహారావు, జి ప్రవీణ్, మణిమాల రమణ, వి సుందర రావు, ఎస్ విద్యాసాగర్, దోసపాటి నాగేశ్వరరావు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట మండలం నుండి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులు

1. పూజ - 581 మార్కులు, 2. సిహెచ్ గాయత్రి - 568 మార్కులు, 3. ఏ సువార్త - 568 మార్కులు, 4. పి అక్షర - 565 మార్కులు 5. యు రమాదేవి - 565 మార్కులు.

పెనుగంచిప్రోలు మండలం నుండి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులు

1. కె దివ్య - 563 మార్కులు, 2. కోలా మహేష్ - 553 మార్కులు, 3. గొర్రెపాటి సజల 549 మార్కులు.

చిలకల్లు హైస్కూల్ నుండి ప్రథమ , ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులు

1. భూక్య రమ్యశ్రీ - 564 మార్కులు, 2. షేక్ సల్మా 554 మార్కులు,
3. వేముల చందన - 553 మార్కులు.

ఆమెకు తోటి ఉద్యోగులే అండగా నిలిచారు...

కేన్సర్‌తో బాధపడుతున్న స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్‌కు ప్రధానోపాధ్యాయుడి చొరవతో ఆర్థికసాయం

ప్రజాశక్తి - తిరువూరు : కేన్సర్ వ్యాధితో బాధపడుతున్న స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్ కుటుంబానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడి చొరవతో దాతల ద్వారా సేకరించిన రూ.1.50 లక్షల ఆర్థిక సహాయాన్ని విద్యాశాఖ అధికారులతో కలిసి అందజేశారు. తిరువూరు కోర్టు సమీపంలో ఉన్న ప్రాథమిక పాఠశాల స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్ అర్.రుక్మిణీ బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతుంది. ఆమెది పేద కుటుంబం. అదే పాఠశాలల్లో కొడుకు ఆరో తరగతి చదువుతున్నారు. కుమార్తెకు మానసిక ఎదుగుదల లేదు. భర్త రోజువారీ కూలి పనులకు వెళుతుంటాడు. అయన సంపాదనతోనే కుటుంబం జీవిస్తుంది. రుక్మిణీకి బ్లడ్ కాన్సర్‌కు ఆరోగ్యశ్రీ ద్వారా వచ్చిన అమౌంట్ కంటే అదనంగా రూ.నాలుగు లక్షలు ఆసుపత్రికి కట్టాల్సి ఉంది. రోజు భోజనం కూడా కొనలేని పరిస్థితి కావడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.రమేష్ స్పందించి తోటి

ఉపాధ్యాయులు సహకారంతో సోషల్ మీడియా ద్వారా, వ్యక్తిగతంగా కొంతమంది దాతల వద్దకెళ్లి మొత్తం రూ.1,50,490 సొమ్మును సేకరించి శనివారం విద్యాశాఖ అధికారుల చేతుల మీదగా ఆమె భర్తకు అందజేశారు.

శ్రీపోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక విజయవాడ వన్‌టౌన్ బోడెమ్మ హోటల్ పక్కన గల బ్రహ్మశ్రీ టేకి నరసింహాచార్యులు ఎడ్యుకేషన్ ట్రస్ట్ భవన్ నందు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 331వ ఆరాధన కార్యక్రమం విజయవాడ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తోలేటి శ్రీకాంత్ పాల్గొన్నారు. ముందుగా స్వామి వారి చిత్రపటానికి పూజాకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు నడిపల్లి ప్రసాద్, పెదప్రోలు బ్రహ్మం, మరడాన జేజిబాబు, వీరమల్లు చిన్మాయాచారి తదితరులు పాల్గొన్నారు.

జూన్ 10 వరకు 144 సెక్షన్

ప్రజాశక్తి - నందిగామ : వీరులపాడు మండలంలో మే 17వ తేదీ నుంచి జూన్ 10వ తేదీ వరకు 144 సెక్షన్ విధించినట్లు మండల మేజిస్ట్రేట్ తహశీల్దార్ రాజ కిషోర్ తెలిపారు. శనివారం పత్రిక ప్రకటన ద్వారా తెలుపుతూ సార్వత్రిక ఎన్నికలు జరిగిన నేపథ్యంలో ఎన్నికల అనంతరం ఎటువంటి అల్లర్లు జరగకుండా ఉండేందుకు 144 సెక్షన్ విధించామని పేర్కొన్నారు. నలుగురు కంటే ఎక్కడ ఎక్కువ మంది గుమిగూడి ఉండకూడదని తెలిపారు. 144 సెక్షన్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అనుమతులు లేకుండా ర్యాలీలు ఊరేగింపులు వంటి కార్యక్రమాలు నిర్వహించకూడదని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు

జగ్గయ్యపేట : మండలంలోని వేదాద్రి గ్రామంలో గల ప్రసిద్ధ పుణ్య క్షేత్రం శ్రీ యోగానంద లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానంలో శనివారం శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వి.ఎల్.ఇందిరాదత్తు ఆధ్వర్యంలో వైభవంగా జరిగే బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామిని పెండ్లికుమారునిగా చేశారు. అనంతరం యాత్రికులకు అన్నదానం ఏర్పాటు చేసినట్లు దేవస్తానం ఇఒ శివపరపు హేమలత తెలిపారు. కార్యక్రమంలో దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త తరుపున కెసిపి ఏజీఎం పి. రామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పడవలరేవు రహదారి సమస్య పరిష్కారానికి హామీ

గ్రామస్తులతో కలసి పడవలరేవు రహదారిని పరిశీలిస్తున్న విక్కుర్తీ శ్రీనివాస్

ప్రజాశక్తి-మోపిదేవి/అవనిగడ్డ : సముద్రపు వేటే ఆధారంగా జీవనం సాగిస్తున్న సొర్లగొంది వాసులకు సుదీర్ఘ కాలంగా సమస్యగా ఉన్న పడవల రేవు రహదారి సమస్యను పరిష్కరించేందుకు పారిశ్రామికవేత్త విక్కుర్తీ శ్రీనివాస్ ముందుకు వచ్చారు.. సోర్లగింది గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు శనివారం ఆ గ్రామానికి వెళ్లిన శ్రీనివాస్ కు పడవల రేవు తమ జీవనాధారమని సరైన రహదారి లేకపోవడంతో తాము వర్షం పడిన సమయంలోనూ, రాత్రి సమయంలోనూ తీవ్ర ఇబ్బంది పడుతున్నామని తెలిపారు.. గ్రామం చివరి నుంచి పడవల రేవు వరకు ఏ సమయంలో అయినా వెళ్లేందుకు వీలుగా ఉండేలా జీఎస్పీ రహదారి ఏర్పాటు చేయాలని వారు కోరారు.. దీనిపై స్పందించిన శ్రీనివాస్ గ్రామస్తులతో కలసి పడవల రేవు వరకు వెళ్లి రహదారిని పరిశీలించి త్వరలోనే పడవల రేవు సమస్యను తమ ట్రస్టు ద్వారా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.. వారం రోజుల్లో ఇంజనీర్లను పంపి అంచనాలు రూపొందిస్తామని వర్షాకాలం లోపు వాహనాలపై పడవల రేవుకు వెళ్లేలా రహదారి నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.. ఎంపీటీసీ సభ్యుడు ధనుంజయరావు, మాజీ ఎంపీటీసీ కొక్కిలిగడ్డ శ్రీనివాసరావు, గ్రామ అభివద్ధి కమిటీ ముఖ్య నేతలు తమ్ము నరసింహారావు, కోపణాతి వెంకటేశ్వరరావు వనమాల రామారావు, విశ్వనాధపల్లీ రాములు, తమ్ము వెంకటేశ్వరరావు, కొలా భిక్షం, తదితరులు శ్రీనివాస్ కు గ్రామ సమస్యల వివరించారు.. సత్వరమే సొర్లగొంది మత్సకారుల దేవర సత్తెమ్మ తల్లి మండపం పనులు మొదలు పెడతామని హామీ ఇచ్చారు. సొర్లగొంది గ్రామ సమస్యల పరిశీలించిన శ్రీనివాస్ తరువాత మత్స్యకారులకు కలసి సముద్రపు సింకుల్లో వెలసి ఉన్న సత్తెమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్నారు.. శిల రూపంలో ఉన్న సత్తెమ్మ తల్లి నీడ లేకుండా ఉండటంతో వెంటనే స్పందించిన శ్రీనివాస్ సత్తెమ్మ తల్లిని భక్తులు కొలిచేందుకు వీలుగా మండపం నిర్మించేందుకు ముందుకు వచ్చారు.వేటకు వెళ్లే మత్సకారుల తప్పనిసరిగా సముద్ర దేవర అయినా సత్తెమ్మకు మొక్కి వెళ్ళడం ఆనవాయితీ కాగా వారిని కాపాడే దేవరకు నీడ కల్పించే అవకాశం తనకు కలగటం అదష్టమని వెంటనే పనులు ప్రారంభించి మండపం నిర్మాణం పూర్తి చేయాలని అందుకు అయ్యే ఖర్చు మొత్తాన్ని తాను సమకూరుస్తానని శ్రీనివాస్ భరోసా ఇచ్చారు.. తాము దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న రహదారి సమస్యను పరిష్కరించేందుకు ముందుకు రావడం, సత్తెమ్మ తల్లి మండపం నిర్మాణానికి అయ్యే ఖర్చు మొత్తం ఇచ్చేందుకు ముందుకు వచ్చిన శ్రీనివాస్ కు గ్రామస్తులు కతజ్ఞతలు తెలిపారు.. శ్రీనివాస్ వెంట పులిగడ్డ చంద్ర, భూపతి నంచారయ్య, బర్మా శ్రీను, బొంతు ప్రకాష్, ప్రతాప్, పున్నారావు, పాల్గొన్నారు.

మంటాడలో గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్ఐ శ్రీనివాస్

బెట్టింగులు నిర్వహిస్తే కఠిన చర్యలు : ఎస్ఐ

ప్రజాశక్తి-పమిడిముక్కల : ఎన్నికల ఫలితాలపై బెట్టింగులు నిర్వహించడం, బాణాసంచా కాల్చడం, పౌరుల హక్కులకు ఆటంకం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పమిడిముక్కల ఎస్ఐ శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆయన మంటాడ గ్రామంలో ఎన్నికల ఫలితాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్థానికులతో మాట్లాడారు. గ్రామాల్లో శాంతియుత వాతావరణానికి భంగం కలిగించొద్దని, జూదం, మద్యం, డిజె సంగీతంవంటి కార్యక్రమాలు జరగకుండా చూడాలని కోరారు. గ్రామాల్లో ఎప్పటికప్పుడు పోలీస్ పికెట్ ఉంటుందని, ఎలాంటి సంఘటన జరిగిన పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

రోడ్డుపైనే నిలిచిన మురుగు

కట్టుబడిపాలెంలో ఎటు చూసినా మురుగే

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం కట్టుబడి పాలెంలో మురుగు ముంచేత్తింది. ఎస్సి కాలనీలో ఎటు చూసినా మురుగే కనిపిస్తుంది. మురికి నీటిలో నడిస్తే చర్మ వ్యాధులు వస్తాయని జనాలు భయపడుతున్నారు. పిల్లలను రోడ్లపైకి పంపడానికి వెనుకాడుతున్నారు. రోడ్ల పక్కనే ఉన్న కాల్వలోనూ, ఖాళీ స్థలాల్లోనూ నీరు నిలిచింది. దోమలకు నిలయంగా మా రుతోందని చెబుతున్నారు. నీరు పోయేందుకు మార్గం లేకపోవడంతో నానా అగచాట్లు పడు తున్నామని మహిళలు వాపోతున్నారు. ఖాళీ స్థలాల్లో దట్టంగా మొలిచిన పిచ్చి మొక్కలతో పాటు నీరు చేరడం తో పాముల సంచారం ఎక్కువైందని భయపడుతున్నారు. రాత్రిళ్లరోడ్లపైకి రావాలంటే ఆలోచిస్తున్నారు. పంపుల్లో నీరు కలుషితమవడంతో డయేరియా వ్యాధులు వస్తాయని కంగారు పడుతున్నారు. అదే విధంగా ముదిరాజ్ పాలెంలో మురుగు పెద్ద ఎత్తున నిలిచింది. దీనికి తోడు జనాలు పెంటపోగులు వేయడంతో మరింత దారుణమైనపరిస్థితి నెలకొంది. ఎక్కడ చూసినా అపరిశుభ్రతే కనిపిస్తుందని చెబుతున్నారు. అంటురోగాలు వ్యాపించే అవకా శం ఉందంటున్నారు. చర్చికి సమీపంలో నీరు నిలిచింది. ఇలాంటి పరిస్థితుల్లో నీటి క్లోరినేషన్తో పాటు మురుగు నీరు బయటకు పోవడానికి అధికారులు చర్యలు చేపట్టాలి. ఆపనులు చేయాలంటే డబ్బులు కావాలి. పంచాయతీలో నిధులు లేకపోవడంతో మావల్ల కాదని అధికారులు చేతులెత్తేశారని జనాలు తెలిపారు. సిమెంట్ రోడ్లు వేసినా డ్రైయిన్లు కట్టకపోవడంతో ఏకాలనీలో చూసినా మురుగు సమస్య కనిపిస్తుంది. ఈ పంచా యతీలో మూడు వేల జనాభా ఉంది. ఎటుచూసినా పేదలే కనిపిస్తారు. రెండు దళితవాడలున్నా వాటిల్లో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయి. నీటిని బయటకు పంపడానికి అధి కారులు ఎవ్వరూ ముందుకు రాలేదు. అధికారులు చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని జనాలు విమర్శిస్తున్నారు. మండల స్థాయి అధికారులైన స్పందించి పంచాయతీ పరిధిలో మురుగు సమస్య నిర్మూలనకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

42 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు

కంటి పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-చల్లపల్లి : అంధత్వ నివారణ ధ్యేయంగా లయన్స్ క్లబ్ కషి చేస్తోందని క్లబ్ జిల్లా నాయకులు నర్రా సాయిబాబు అన్నారు. శనివారం చల్లపల్లి కోమలా నగరులోని లయన్స్ క్లబ్ కార్యాలయంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ చల్లపల్లి వీ.ఆర్.కే నగర్ ఆధ్వర్యంలో చల్లపల్లి సుజలాం వాటర్ ప్లాంట్ నిర్వాహకులు డి.భాస్కరరావు ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో డాక్టర్ వెంకట్రావ్ 42 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 15 మందిని కంటి ఆపరేషన్ నిమిత్తం ఎంపిక చేశారు. వారిని ఆపరేషన్ల కోసం గూడూరులోని సాయినేత్ర నేత్రాలయకు తరలించారు. శిబిరాన్ని క్లబ్ అధ్యక్షులు మోపిదేవి వెంకటేశ్వర రావు, కార్యదర్శి రాయపాటి రాధాకష్ణ, ఎంవీ కష్ణారావు పర్యవేక్షించారు.

కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు

ప్రజాశక్తి-కోడూరు: కోడూరు మండల ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ దివిసీమ కోడూరు వారి ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు శనివారం కోడూరు ప్రధాన సెంటర్లో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా శనివారం ఉదయం శివరామ క్షేత్రంలో ప్రత్యేక పూజలు, అభిషేక ములు, సామూహిక కుంకుమ పూజలు, లలితా విష్ణు సహస్రనామం పారాయణం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అన్నం శ్రీనివాస్, వాసవి క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు బూరగడ్డ హరినాద్ బాబు, కిరాణా వర్తక సంఘం అధ్యక్షులు మద్దాళి ప్రసాద్, వాసవీ క్లబ్ అధ్యక్షులు కోడూరు సత్యనారాయణ, ఆర్గనైజర్ అన్నం శివరామకష్ణ పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి** : చల్లపల్లిలోని పెద్దకళ్ళే పల్లి రోడ్డులో ఉన్న శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో అమ్మవారి జన్మదిన మహోత్సవ సంద ర్భంగా కమిటీ ఆధ్వర్యంలో విశేష పూజలు శనివారం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు మామిళ్లపల్లి శివరామకష్ణ అమ్మవారికి రజతాలం కరణ, సహస్ర కుంకుమార్చన, లక్ష మల్లెపూల అర్చన విశేషంగా నిర్వహించారు.

మాట్లాడుతున్న పి.మురళీకృష్ణ

ధీటుగా ప్రచారం నిర్వహించాం : సిపిఎం

ప్రజాశక్తి-తాడేపల్లి : మంగళగిరి నియోజకవర్గంలో ఇండియా వేదిక బలపరిచిన సిపిఎం అభ్యర్థి జొన్నా శివశంకర్ గెలుపు కోసం ప్రత్యర్థి పార్టీ అభ్యర్థులకు ధీటుగా ఎన్నికల ప్రచారం నిర్వహించామని పలువురు వక్తలు పేర్కొన్నారు. శనివారం రాత్రి తాడేపల్లి సుందరయ్యనగర్‌లో జరిగిన ఎన్నికలలో కలసి వచ్చిన వారితో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి దొంతిరెడ్డి విజయ భాస్కరరెడ్డి అధ్యక్షతవహించారు. భవిష్యత్‌లో సాంస్కృతిక రంగంలో కృషి కొనసాగించాలని నిర్ణయించారు. ఈకార్యక్రమంలో నాయకులు వి. కృష్ణయ్య, పి.మురళీకృష్ణ, వై. అచ్యుతరావు, వై. సుబ్బారావు, బూరుగ వెంకటేశ్వర్లు, గాదె సుబ్బారెడ్డి, డి. యోహాన్, సి.హెచ్ రామిరెడ్డి, సుభాషిణి, కృష్ణ, ప్రవల్లిక, వీరబ్రహ్మం, వి. బెనర్జీ, ఎస్కె బాషా, కె.కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు సుందరయ్య వర్ధంతి కార్యక్రమాలు

ప్రజాశక్తి-తాడేపల్లి : దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సభ ఆదివారం తాడేపల్లి పట్టణంలోని పలు ప్రాంతాల్లో నిర్వహిస్తున్నట్లు సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా మునిసిపల్ కార్యాలయం సమీపంలో సుందరయ్యకు నివాళి అర్పించడంతోపాటు మజ్జిగ పంపిణ ఈకార్యక్రమం ఉంటుందని తెలిపారు. అనంతరం బోసుబొమ్మ సెంటర్ మేకా అమరారెడ్డి భవన్‌లో పెద్ద ఎత్తున సుందరయ్యకు నివాళి కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఎన్నికలలో పనిచేసిన కార్యకర్తలకు అభినందన సభ కూడా ఉంటుందని తెలిపారు.

లూజ్ పెట్రోలు అమ్మొద్దు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఎలక్షన్ కమిషనర్ ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని పెట్రోల్ బంక్ నిర్వాహకులకు శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఇబ్రహీంపట్నం సిఐ ఎం సత్యనారాయణ మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు ఎవరికీ బాటిళ్లలో గానీ కంటైనర్లలో కానీ ఇతర ఏ పద్ధతిలోనైనా లూస్ పెట్రోల్ అమ్మవద్దని తెలిపారు. యజేశారు. ఎలక్షన్ కమిషనర్ యొక్క ఆదేశాలను ఉల్లంఘించి నిబంధనలకు విరుద్ధంగా లూస్ పెట్రోల్ అమ్మితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

'రెడ్ మీ నోట్' అత్యధిక విక్రయాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : స్మార్ట్ ఫోన్ బ్రాండ్లలో అగ్రగామిగా ఉన్న రెడ్ మీ నోట్ 13 సిరీస్ అత్యధిక విక్రయాలు సాధించినట్లు సంస్థ ప్రతినిధి కె.ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 15 మిలియన్ల రెడ్ మీ నోట్ 13 సిరీస్ యూనిట్ల విక్రయాలను అధిగమించి సరికొత్త మైలు రాయిని సాధించినట్లు తెలిపారు. ముఖ్యంగా వినియోగదారుల కోసం ప్రత్యేకమైన రెడ్ మీ నోట్ 13 ప్రొ ప్లస్ 5జీ ఫోన్ ఆవిష్కరించినట్లు చెప్పారు. గతంలో లేని విధంగా ధరలను కూడా ప్రకటించినట్లు తెలిపారు. రూ.15,499లుగా ధర నిర్ణయించినట్లు తెలిపారు.

కొనసాగుతున్న సమ్మర్ క్యాంప్

విజయవాడ : మూడో రోజు కొనసాగిన సమ్మర్ క్యాంప్‌లో భాగంగా చిత్ర రంజన్ గ్రేడ్-2 శాఖ గ్రంథాలయంలో శనివారం చిన్నారులచే నీతి కథలు చదివించి చెప్పించారు. తదుపరి రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ టి.సుబ్బన్న మేథమెటిక్స్, స్పోకెన్ ఇంగ్లీష్‌లో శిక్షణ ఇచ్చారు. తదుపరి రిటైర్డ్ లెక్చరర్ బి.సావిత్రి తెలుగు పద్యాలు, శ్లోకాలలో, తెలుగు డిక్టేషన్‌లో శిక్షణ ఇచ్చారు. గ్రంథాలయ అధికారి పి.సంపత్ కుమార్ పుస్తక పఠనం ప్రాముఖ్యత గురించి మాట్లాడుతూ పుస్తక పఠనం చేయడం వల్ల భాషపై పట్టు పెరుగుతుందని అన్నారు. బుక్ రీడింగ్ వల్ల కొత్త కొత్త పదాలకు అర్థం తెలుసుకోవచ్చని అన్నారు. పద సంపద పెరిగి సంభాషణా నైపుణ్యం పెరుగుతుందని తెలిపారు. రాత నేర్పుగా ఉంటుందని, విభిన్న రచనా శైలికి అవకాశం ఉంటుందని చెప్పారు. విద్యార్థులు వేసవి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తదుపరి చిన్నారులు చెస్, క్యారమ్స్ తదితర ఆటల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన సుజనా చౌదరి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని శనివారం హైదరా బాద్‌లోని ఆయన నివాసంలో కేంద్ర మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి సుజనా చౌదరి శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఎన్నికలు పూర్తైన అనంతరం సుజనా చౌదరి చంద్రబాబుకు పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించారు.

చంద్రబాబునుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సుజనా

స్ట్రాంగ్ రూముల ఆకస్మిక తనిఖీ

సిబ్బందికి పలు సూచనలు చేసిన పోలీస్ కమిషనర్ పి.హెచ్.డి.రామకృష్ణ, జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గం పోల్డ్ ఇ.వి.ఎం.బాక్స్‌లను భద్రపరిచేందుకు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని నిమ్రా, నోవా కళాశాలల్లో స్ట్రాంగ్ రూమ్‌లను ఏర్పాటు చేశారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద కేంద్ర బలగాలు, ఆర్మ్‌డ్ రిజర్వు బలగాలు, సివిల్ పోలీస్ బలగాలతో మూడంచెల విధానంతో నలువైపులా పోలీస్ పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. నిరంతరం సిసి కెమెరాల పర్యవేక్షణ, వాటిని 24 గంటలూ పర్యవేక్షించేలా చర్యలు తీసుకున్నారు. పారదర్శక, ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ నిర్వహించేందుకు బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ఈ నేపథ్యంలో శనివారం పోలీస్ కమిషనర్ పి.హెచ్.డి.రామకృష్ణ, జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్, ఇతర అధికారులతో కలిసి నిమ్రా కళాశాల స్ట్రాంగ్ రూమ్ వద్ద బందోబస్త్ నిర్వహిస్తున్న సిబ్బందిని ఆకస్మికంగా తనిఖీ చేసి, అప్రమత్తం చేస్తూ స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద, కౌంటింగ్ ఏరియాలను, మెయిన్ గేటు నుండి స్ట్రాంగ్ రూమ్‌ల వరకు తిరిగే రూట్ మొబైల్స్ గురించి, పెట్రోలింగ్ పార్టీలను, గార్డ్స్ గురించి స్వయంగా పరిశీలించి అధికారులకు సిబ్బందికి తగు సూచనలు, సలహాలు అందించారు. కంట్రోల్ రూమ్‌లోని సి.సి.కెమెరాల పర్యవేక్షణ పనితీరును పరిశీలించి సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఇవిఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల వద్ద కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేంతవరకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఏ చిన్న అవాంఛనీయ సంఘటనలకూ ఆస్కారం లేకుండా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. జిల్లాలోని పోలీసు అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపడుతూ సిబ్బందిని నిరంతరం అప్రమత్తం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు, రాజకీయ పార్టీలకు ఏమైనా ఇబ్బందులు ఎదురైతే పోలీస్ వారికి తక్షణం సమాచారం అందించాలని, నిరంతరం జిల్లా పోలీసులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్‌తో పాటు, జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్, డి.సి.పి.లు కె.శ్రీనివాసరావు, ఏ.బి.టి.ఎస్. ఉదయరాణి, కె.చక్రవర్తి, టి.హరికృష్ణ, ఏ.డి.సి.పిలు ఏ.సి.పి.లు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్‌లు పరిశీలించేందుకు వచ్చిన సిపి, జెసి

ఈ రహదారులకు మోక్షమెప్పుడో !

ప్రజాశక్తి - మైలవరం : మైలవరం, నూజివీడు ప్రధాన రహదారి గోతులమయంగా తయారై ప్రయాణికులకు ప్రాణసంకటంగా మారింది. మైలవరం, నూజివీడు, గణపవరం మార్గంలో అనునిత్యం వందలాది వాహనాలు తిరుగుతుంటాయి. ఆటోవాలాలు, ద్విచక్ర వాహనదారులు గోతుల్లోకి దిగటంతో ఆ కుదుపులకు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మైలవరం బైపాస్ రింగు చంద్రబాబు నగర్ నుండి నూజివీడు, గణపవరం విజయవాడ రోడ్డు భారీ వాహన రాకపోకల కారణంగా పూర్తిగా అధ్వానంగా తయారైంది. ఈ మార్గాల్లో రోడ్లపై గోతుల కారణంగా తరచు ప్రమాదాలు జరుగుతున్నాయి. కనీసం మరమ్మతులు చేయకపోవడంతో ప్రమాదాలు జరిగి ప్రాణాలు హరిస్తున్నా పట్టించుకోరా అంటూ ఆర్‌అండ్‌బి అధికారులపై వాహనదారులు, ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రాణాలంటే అంత నిర్లక్ష్యమా అని ప్రశ్నిస్తున్నారు. మైలవరం బైపాస్ రింగ్ వద్ద రోడ్డుపై తారు, కంకర లేచిపోయి పెద్ద గొయ్యి ఏర్పడింది. గోతిలో పడి కొందరు గాయాలపాలైన సంఘటనలు అనేకం ఉన్నాయి. రోడ్డు మధ్యలో గొయ్యి ఉండటంతో ట్రాఫిక్ నియంత్రణ లేక వాహనదారులు రాంగ్ రూటులో వెళ్లి ప్రమాదాలకు గురై ఆసుపత్రుల పాలవుతున్నారు. వెంటనే ధ్వంసమైన రహదారులకు మరమ్మత్తులు చేసి ప్రమాదాలను నివారించాలని వాహనదారులు, ప్రయాణికులు కోరుతున్నారు.

గోతుల మయంగా ఉన్న మైలవరం నూజివీడు - రహదారి

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఇంద్రకీలాద్రి దుర్గగుడి మహామండపం ఆరవ అంతస్తులోని కళావేదికపై ధర్మపథం కార్యక్రమంలో భాగంగా శనివారం సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. శ్రీ అమ్మవారి కొండపైన కళావేదికపై ముద్ర కూచిపూడి డాన్స్ ఇన్‌స్టిట్యూట్ నిర్వాహకులు బి.శైలజ ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. సుమారు 20 మంది కళాకారులు తమ నాట్య ప్రదర్శనలతో అలరించారు. గణేష్ కౌతుకం, దేవ దేవం బాలాజీ, ఇషా గిరీష, విన్నపాలు వినవలె, జతీశ్వరం, ముద్దుగారే యశోదా, కొండల్లో నెలకొన్న కోనేటి రాయలువారు, హిమగిరి తనయా, అలిగినందిని వంటి పాటలకు కళాకారిణులు కూచిపూడి ప్రదర్శనలతో ఆహూతులను ఆకట్టుకున్నారు.

దుర్గగుడి కళావేదికపై ఆకట్టుకున్న నాట్య ప్రదర్శనలు

వీరులపాడు మండలం జుజ్జూరులో 144 సెక్షన్ అమల్లో ఉండటంతో పోలీసులు కవాతు నిర్వహిస్తున్న దృశ్యం

శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి

ప్రజాశక్తి - తిరువూరు : ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తిరువూరు సిఐ అబ్దుల్ నబీ కోరారు. స్థానిక పోలీస్ స్టేషన్లో శనివారం పెట్రోల్ బంకుల యజమానులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల అనంతరం కొన్ని ప్రాంతాల్లో హింసాయుత సంఘటనలు జరుగుతున్నందున ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఇకపై పెట్రోల్, డీజిల్ లూజ్ సేల్స్ చేయవద్దని కోరారు. 144 సెక్షన్, 30 పోలీస్ చట్టం అమలులో ఉన్నందున నలుగురి కన్నా ఎక్కువ మంది ఒకచోట గుమికూడి ఉండకూడదని, ముందస్తు అనుమతులు లేకుండా బహిరంగ సభలు, సమావేశాలు, ప్రదర్శనలు నిర్వహించకూడదని సిఐ ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్దేశ్య పూర్వకంగా ప్రత్యర్థి పార్టీ అభ్యర్థు ల్ని, కార్యకర్తలని రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేయడం, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు సమాచారం, వదంతులు ప్రచారం చేయడం చట్టరీత్యా నేరమని, ఇటువంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనుమతులు లేకుండా బాణా సంచా కాల్చడం నిషిద్ధమని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం దుకాణాల వద్ద మద్యం సేవించడం చట్ట విరుద్ధమని, యువత బైకులకు సైలెన్సర్లు తీసి ఎక్కువ శబ్దం చేస్తూ వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేస్తామని సిఐ హెచ్చరించారు. ఎక్కువ శబ్దాలు చేసే డీజే సౌండ్ సిస్టం ఏర్పాటు చేయడం, రెచ్చగొట్టే పాటలు సాహిత్యం ప్రచారం చేయడం నేరమని పేర్కొన్నారు. తిరువూరు సెక్టార్-1 ఎస్సై సత్యనారాయణ సమావేశంలో పాల్గొన్నారు.

పోలీసుల హెచ్చరిక

వత్సవాయి : వత్సవాయి మండలం ప్రజలకు పోలీసు వారి సూచన మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోనూ సెక్షన్ 144 సిఆర్‌పిసి అమలులో ఉంది. దీని ప్రకారం ఏ ప్రదేశంలోనైనా కూడా నలుగురు లేదా అంతకన్నా ఎక్కువమంది ఒకచోట గుమిగూడి ఉండకూడదని వత్సవాయి ఎస్ఐ అభిమన్యు తెలిపారు. అలా ఉంటే అక్రమ సమూహంగా పరిగణించవలసి ఉంటుందని హెచ్చరించారు. అలాంటివారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికలు 2024 నేపథ్యంలో ప్రజలందరూ శాంతియుతంగా ఉండి ఎటువంటి గొడవలు పడకుండా తద్వారా తమ విలువైన జీవితాలను పణంగా పెట్టుకోవద్దని కోరారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు ఫీలల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.

సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణ సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.